నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 23, డిసెంబర్ 2023 | 16 పేజీలు






- ఆకర్షణీయంగా అలంకరించిన ఆలయాలు
- శ్రీ మహావిష్ణువు ముక్కోటి దేవతలతో భూలోకంలోకి అడుగు
- ఉపవాస దీక్షలను ఆచరించనున్న భక్తులు
- ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం చేసుకోనున్న భక్తులు

# ముక్కోటి ఏకాదశి వేడుకలకు ఏర్పాట్లు



ప్రభాతవార్త, సూర్యాపేట : ప్రతి సంవత్సరం పుష్య మాసంలో శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశిని పుష్య, ముక్కోటి, వైకుంఠ ఏకాదశి అని పిలుస్తారు. నేడు ముక్కోటి ఏకాదశి నిర్వహణకు ఆలయాలు ముస్తాబయ్యాయి. రంగుల రంగుల విద్యుత్ దీపాలతో ఆలయాలను ఆకర్షణీయంగా అలంకరించారు. భక్తులు ఉత్తర ద్వారదర్శనం చేసుకోనున్నారు. వైష్ణవ ఆలయాలు నేడు భక్తులతో కిటకిటలాడనున్నాయి. ఈ నేపధ్యంలో ఆలయాల నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముక్కోటి ఏకాదశి వేడుకల నిర్వహణకు చర్యలు తీసుకున్నారు. ప్రతి సంవత్సరం సూర్యుడు దక్షిణాయనం నుండి ఉత్తరాయనంలోకి సంచరిస్తాడు. ఈ విధంగా జరిగే ముందు వచ్చే ఏకాదశినే వైకుంఠ, ముక్కోటి ఏకాదశి అని అంటారు. హిందూ పురాణాల ప్రకారం శ్రీ మహావిష్ణువు గరుడ వాహనంపై ముల్లోకాల నుండి ముక్కోటి దేవతలతో కలిసి భూలోకంలోకి అడుగు పెట్టనున్నారు. 2వ పేజీలో...

## ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ఏర్పాట్లను పర్యవేక్షించిన నూతన ఈవో రామకృష్ణారావు

ప్రభుత్వ విప్‌ను కలిసి ఉత్తరద్వార దర్శనానికి రావాల్సిందిగా ఆహ్వానం



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మినరసింహా స్వామి వారి ఆలయంలో శనివారం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉదయం 6.42 నిమిషాలకు స్వామి వారిని ఉత్తరద్వారం ద్వారా వేంచేసి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం చేసుకునే విధంగా ఆలయ అధికారులు కొండపైన అన్ని ఏర్పాట్లు చేశారు. 2వ పేజీలో...

## నేడు హుజూర్‌నగర్‌కు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాక

ఆర్అండ్‌బి, పంచాయితీరాజ్, ఇరిగేషన్, గృహనిర్మాణశాఖ అధికారులతో సమీక్ష



హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 22 ప్రభాతవార్త : రాష్ట్ర ఇరిగేషన్‌అండ్ పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేడు హుజూర్‌నగర్‌కు రానున్నారు. హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికలలో గెలిచి రాష్ట్ర ఇరిగేషన్‌అండ్ పౌరసరఫరాలశాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా హుజూర్‌నగర్ నియోజకవర్గానికి రానుండటంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగత ఏర్పాట్లు చేస్తున్నారు. 2వ పేజీలో...

## స్థానిక సంస్థల్లో రొటేషన్ వైపు మొగ్గు

- ఆశావాహుల్లో నెలకొన్న ఉత్కంఠత
- ఒకవైపు స్థానిక సంస్థలు
- మరోవైపు పార్లమెంట్ ఎన్నికల కసరత్తు



గుండాల, ప్రభాతవార్త : త్వరలో ఖాళీ అవుతున్న స్థానిక సంస్థలను భర్తీ చేసే కార్యక్రమంలో భాగంగా ఇటీవల నూతన పగ్గాలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం రొటేషన్ విధానం వైపు సమానులోచనలు జరుపుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇదిలా ఉండగా 2018 సంవత్సరంలో నూతనంగా పంచాయతీరాజ్ చట్టానికి రూపకల్పన చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పదేళ్ళపాటు ఒకే రిజర్వేషన్ ఉండేలా రూపకల్పన చేశారు. 2019 జనవరి నెలలో నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో ఈ విధానాన్ని అమలు చేశారు. 2011 జనాభా లెక్కల ప్రమాణికంగా తీసుకుని గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్‌కు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇదిలా ఉంటే డిశంబర్ 7న అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామస్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకుని ఆచితూచి అడుగులు వేస్తుంది. 2వ పేజీలో...

# ముక్కోటి ఏకాదశి వేడుకలకు ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో భక్తులందరూ శ్రీ మహావిష్ణువును దర్శనం చేసుకుంటారు. ముక్కోటి దేవతలతో భూలోకంలోకి అడుగు పెడుతున్న నేపథ్యంలో ముక్కోటి ఏకాదశి అంటారు. అష్టాదశ పురాణాల్లో ఈ విషయాన్ని పేర్కొన్నారు. ముక్కోటి ఏకాదశి రోజున స్వర్గానికి ద్వారాలు తెరుచుకుంటాయని భక్తుల నమ్మకం. ఈ పర వ్రదినాన ఉపవాస దీక్ష ఆచరిస్తే వేల సంవత్సరాల పాటు తపస్సు చేసినంత ఫలితం లభిస్తుందని నమ్మకం. సూర్యోదయాని కంటే ముందే నిద్ర లేచి తలంటు స్నానాలను ఆచరిస్తారు. ఉపవాస వ్రతాన్ని ఆచరిస్తారు. ఇళ్లలోని పూజా మందిరంలో విష్ణుమూర్తి చిత్రపటం ఎదుట నెయ్యి దీపం వెలిగించి పూజలు చేస్తారు. విష్ణు పూజ చేసేటప్పుడు తులసి, పుష్పాలు, గంగాజలం, పంచామృతాలు ఉపయోగిస్తారు. ఉపవాస దీక్షలు ఆచరించే వారు పండ్లను తింటారు. ఏకాదశి అంటే 11 అని అంటారు. ఐదు కరే మ్రింద్రియాలు, ఐదు జ్ఞానేంద్రియాలు, మనస్సు కలిపి మొత్తంగా 11. వీటిపై నియంత్రణ ఉంచుకుని వ్రత దీక్షను చేయడమే ఏకాదశి అని అర్థం. భగవంతుడిని స్మరించుకుంటూ ఉండడమే ఉపవాస దీక్ష ఉద్దేశ్యం. భక్తులందరికీ వైకుంఠ ద్వార దర్శనం ప్రవేశానికి ఆలయాల్లో అవకాశం కల్పిస్తారు. వైకుంఠ ఏకాదశి రోజున స్వామి వారిని దర్శించుకోవడంతో విశేష ఫలితాలు లభిస్తాయని భక్తుల నమ మ్మకం. వేదపండితులు కూడా అదే చెబుతున్నారు. దీంతో ముక్కోటి ఏకాదశికి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. సంవత్సరంలో వచ్చే ఏకాదశిలన్నింటిలో కెల్లా ఇది ఉత్తమమైన ఏకాదశి. ఈ పండుగ విష్ణువుకు సంబంధించినది కావడంతో విష్ణువు దేవాలయాలు భక్తులు, యాత్రికులతో కిటకిటలాడుతాయి. ఈ క్రమంలో ఆలయాల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. కొందరు భక్తులు ఉపవాస దీక్షలో భాగంగా రోజు మొత్తం నీరు తాగకుండా ఉపవాసం ఉంటారు. ఇలా ఉండడంతో అదు వ్రతమైన ప్రయోజనాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. మౌనవ్రతం పాటిస్తారు. విష్ణు సహస్రనామాన్ని పఠిస్తారు. విష్ణు సహస్రనామాన్ని పఠిస్తే పుణ్య ఫలితాలు లభిస్తాయి. కొందరు 108 సార్లు జపిస్తే మరికొందరు 1008 సార్లు జపిస్తారు. విష్ణు సహస్రనామ స్తోత్రం ఎంతో ప్రాధాన్యత సంతరించుకోవడంతో భక్తులు పఠిస్తారు. భగవాన్ శ్రీహరి విష్ణువుకు అంకితం చేయబడిన అత్యంత పవిత్రమైన రోజు. ధనుర్మాసంలో ఈ పండుగను అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. వైకుంఠ ద్వారదర్శనంతో భక్తులు ముక్కోటి దేవతలను దర్శించుకున్నట్లుగా భావిస్తూ భగవంతుని కృపకు పాత్రులు కానున్నారు. మహా విష్ణువును పూజించే వారికి విష్ణుమూర్తి అనుగ్రహం కలిగి నవగ్రహ పీడలు తొలగుతాయని భక్తులు విశ్వసిస్తారు. సకల జగత్‌కు సృష్టి, స్థితి లయ కారకులైన శ్రీమన్నారాయణునికి ప్రీతిపాత్రమైన సుదినం ముక్కోటి ఏకాదశి. సంవత్సరంలో వచ్చే 24 ఏకాదశుల్లో ఈ ఏకాదశి ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది.

# స్థానిక సంస్థల్లో రొటేషన్ వైపు మొగ్గు

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్‌లు మరో 5 ఏళ్ళ పాటు కొనసాగిస్తే పార్టీ నాయకుల్లో, క్యాడర్‌లో కొంత నిరుత్సాహానికి గురి అవుతున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా ప్రభుత్వం నివేదికలు తెప్పించుకున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో రొటేషన్ విధానములో మరోమారు స్థానిక సంస్థల ఎన్నికలకు పచ్చ జెండా ఊపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి క్యాబినెట్‌లో చర్చించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. పార్లమెంట్ ఎన్నికల్లో ముందు ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే త్వరలోనే అందుకు అవసరమైన కసరత్తును ప్రారంభించాలని, ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం క్షేత్రస్థాయిలోని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు అవసరమైన కసరత్తులు సైతం క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులు ముమ్మరం చేస్తున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో 2011 జనాభాను ప్రమాణికంగా తీసుకోవడంతో ఏ గ్రామంలో అయితే అత్యధికంగా ఎస్సీ జనాభా కలిగి ఉన్నారో, సదరు గ్రామాలు ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వ్ అయ్యాయి. ప్రభుత్వం నిర్దేశించిన రిజర్వేషన్‌ల మేరకు ఎన్నికలు నిర్వహిస్తే గుండాల మండలంలో 20 గ్రామపంచాయతీలో నాలుగు గ్రామాలు ఎస్సీలకు రిజర్వ్ అయ్యే వాతావరణం కనిపిస్తుంది. గత ఎన్నికల్లో మండలంలోని బండ కొత్తపల్లి, వంగాల గంగాపురం, పాచిల్ల గ్రామాలు ఎస్సీ సామాజిక వర్గాలకు రిజర్వేషన్ కేటాయించడం జరిగింది. ప్రస్తుతం రొటేషన్ విధానాన్ని అవలంభిస్తే మిగిలిన 16 గ్రామాల్లో మరిపడిగ, తుర్కలపాపురం, కొమ్మాయపల్లి, అనంతారం గ్రామపంచాయతీలు ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ అయ్యే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. అలాగే మండల పరిషత్ ఎన్నికల్లో భాగంగా రొటేషన్ విధానాన్ని అమలు చేస్తే వెల్మజాల, వస్తాకొండూర్, ఎంపీటీసీ స్థానాలు ఎస్సీ సామాజిక వర్గాలకు రిజర్వ్ అయ్యే అవకాశం కనిపిస్తున్నాయి. కాగా ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు పచ్చజెండా ఊపడానికి ఒకవైపు ఆలోచన చేస్తూనే మరోవైపు కార్యకర్తలు ఉన్న జోష్ మీదనే ఎన్నికలు నిర్వహించాలని మరో కోణంలో ఆలోచనలు జరుగుతున్న తరుణంలో గ్రామస్థాయిలోని నాయకులు ఆ పార్టీ కార్యకర్తలు సర్పంచ్‌గా నేనంటే నేను పోటీ చేయాలనే పట్టుదలతో క్షేత్రస్థాయిలో పావులు కదుపుతున్నారు. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్‌ల మేరకే తమ గ్రామాలు రిజర్వేషన్ జరుగుతాయని గంపెడు ఆశలతో కొంతమంది నాయకులు సర్పంచ్ ఎన్నికపలై దృష్టి సారించి గ్రామాల్లో ప్రచారాన్ని ఇప్పటికే ముమ్మరం చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లో ఉత్కంఠకు తెర దించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నెల చివరి వారంలో తొలిసారి నిర్వహించనున్న క్యాబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఖచ్చితమైన అభిప్రాయాన్ని ప్రభుత్వం వెల్లడించే పరిస్థితులు పుష్కలంగా కనిపిస్తున్నాయి. కాగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీల రిజర్వేషన్ సంఖ్యను పెంచాల్సి వస్తే జనరల్ కేటగిరి స్థానాలు కొంత తారుమారు అయ్యే అవకాశాలు సైతం లేకపోలేదు. గతంలో స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో గుండాల మండలం రిజర్వేషన్‌లు జనగామ జిల్లా నుండి ఎన్నికలు నిర్వహించారు. కాగా ప్రస్తుతం గుండాల మండలం యాదాద్రి భువనగిరి జిల్లాలో కలపడంతో కొంత రిజర్వేషన్‌లో సందిగ్ధత నెలకొంటుంది. గత పది ఏళ్ళ తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో నయా జోష్ ఉండడంతో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్‌లు మార్చాలంటూ క్షేత్రస్థాయిలోనే క్యాడర్ ఇప్పటికే ఎమ్మెల్యేల మంత్రుల వద్ద ప్రస్తావిస్తున్నారు. కాగా జిల్లాలో కొన్ని మండలాల రిజర్వేషన్‌లు మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనికి కారణం కొత్తగా జిల్లాలో ఆరూరు మండలం ఏర్పడడంతో మండల పరిషత్, జిల్లా పరిషత్ సభ్యుల రిజర్వేషన్‌ల పరిస్థితి మారే అవకాశాలు ఉన్నాయి.

# ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

మొదటి పేజీ తరువాయి



భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా స్వామివారిని దర్శించుకునే విధంగా భారీ గేట్లు ఏర్పాటు ఏసి విఐపీలకు, సామాన్య భక్తులకు సులువుగా దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు యాదాద్రి ఆలయ ఈవో రామకృష్ణారావు తెలిపారు. ఈ నెల 23వ తేదీ శనివారం నుండి 28వ తేదీ వరకు ఆరు రోజుల పాటు యాదాద్రి దేవస్థానంలో అత్యంత వైభవంగా స్వామి వారి అధ్యయనోత్సవాలు జరుగనున్నాయి. అధ్యయనోత్సవాల సందర్భంగా దేవాలయంలో జరిగేటటువంటి ఆర్జిత సేవలు కళ్యాణం, లక్ష పుష్పార్చన, నరసింహ హోమం లాంటి ఆర్జిత సేవలు ఈ 6 రోజుల పాటు నిలిపివేస్తున్నట్లుగా తెలిపారు. అధ్యయనోత్సవాలలో ప్రతి రోజు ఉదయం ఒక అలంకార సేవ, సాయంత్రం ఒక అలంకార సేవలో స్వామి వారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. కావున ఈ సందర్భంగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని తరించాల్సిందిగా ఆలయ ఈవో తెలిపారు. ముఖ్యంగా మళ్ళీ కరోనా వ్యాపిసుత్ను సందర్భంగా స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులు మాస్కులు ధరించి స్వామివారిని దర్శించుకుంటే బాగుంటుందని ఆలయ ఈవో కోరారు. ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను ఈవో రామకృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిసి శ్రీస్వామి వారి ప్రసాదాలను అందజేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ఆహ్వానించారు.

## నేడు హుజూర్‌నగర్‌కు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాక

మంత్రి హుజూర్‌నగర్ పర్యటనలో భాగంగా ఆర్‌అండ్‌బి, పంచాయితీరాజ్, ఇరిగేషన్, గృహనిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. ఈ సమావేశంలో ఆర్‌అండ్‌బి, పంచాయితీరాజ్, ఇరిగేషన్, గృహ నిర్మాణశాఖ అధికారులు హాజరవుతారు. ఆయా శాఖలకు సంబందించి అభివృద్ధి పనులు, నిలిచిపోయిన పనులు వివరాలు సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. స్థానిక శ్రీలక్ష్మిఫంక్షన్‌హాల్‌లో క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు ప్రభుత్వం క్రిస్మస్ విందు, పేదలకు దుస్తుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. హుజూర్‌గర్‌లో మంత్రిగా రెండవసారి ఉత్తమ్ ఎంపిక కావడం వల్లన నియోజకవర్గంలో అభివృద్ధిపనులు మొదలుకానున్నాయి.

# రైతుబంధు సాయం..నత్తనడక

## అన్నదాతలకు తప్పని ఎదురుచూపులు

**గుండాల,ప్రభాతవార్త :** రైతుబంధు సాయం నత్తకడక సాగుతోంది. ఇప్పటి వరకు కేవలం ఎకరంలోపు రైతులకే ఈ నిధులు జమయ్యాయి. మిగతా వారికి ఇంకా నిధులు అందకపోవడంతో వాటికోసం ఎదురు చూస్తున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుబంధు స్థానంలో రైతు భరోసా పేరుతో ఏడాదికి ఎకరాకి రూ.15వేలు పెట్టుబడి సాయంగా అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. కానీ ప్రస్తుతం గతంలో కెసిఆర్ సర్కార్ ఇచ్చిన మాదిరిగానే ఎకరాకు ఏడాదికి పదివేలు చొప్పున పంపిణి చేస్తుంది. యాసంగి పెట్టుబడి కింద ఎకరానికి రూ.5వేల చొప్పున రైతులకు ఖాతాలో జమ చేస్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 271590 మంది రైతులకు రూ.304.78 కోట్లు జమ చేయాల్సి ఉంది. అయితే, ఇప్పటి వరకు ఎకరాలోపు ఉన్న రైతులకు ఇప్పటి వరకు సుమారుగా 53,328 మందికే రూ.10.02కోట్లు జమ చేసింది. రైతుబంధు సాయం నత్తనడకన సాగుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతు సాయం జమ




సెల్‌ఫోన్లలో మెసేజ్ చెక్ చేసుకుంటున్నారు. రైతు సాయం జమ కాకపోవడంతో కొంతమంది రైతులు బ్యాంకులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. త్వరగా రైతుబంధు సాయం జమ చేయాలని కోరుతున్నారు. పంట పెట్టుబడి కోసం అప్పులు చేసి యాసంగి పంట సాగు చేయాలని కోరుతున్నారు. పంటపెట్టుబడి కోసం అప్పులు చేసి యాసంగి పంట సాగు చేసి రైతులు రైతుబంధు సాయం కోసం నిరీక్షిస్తున్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వచ్చే వానాకాలం నుంచి భరోసా కింద ఎకరానికి రూ.15వేల చొప్పున డబ్బులు జమ చేయనున్నట్టు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన విధి విధానాలను ఖరారు చేస్తోంది. గత ప్రభుత్వం ఏడాదికి రెండు పంటలకు రూ.10వేలు పట్టుబడి సాయం అందించింది. కాంగ్రెస్ ప్రభుత్త్వం అదనంగా మరో రూ.5వేలు కలిపి ఇచ్చేందుకు నిర్ణయించింది. కాగా ప్రస్తుత మాత్రం పాత పద్ధతిలోనే రైతుబంధు సాయం పంపిణీకి కొత్త ప్రభుత్వం పచ్చ జెండా ఊపి వారం రోజులు గడిచిపోతున్న నేటికి ఎకరం దాటిన రైతులకు రైతుబంధు నిధులు బ్యాంకుల్లో జమకు నోచుకోకపోతుండడంతో నిత్యం బ్యాంకుల చుట్టూ పలువురు రైతులు తిరుగుతూనే ఉన్నారు. ఏ రైతుకు ఎన్ని ఎకరాల వరకు ఏరోజు జమ చేస్తున్నారో స్పష్టత ఇచ్చే నాథుడే కరవడంతో బక్క తిక్కన బక్క రైతులు దిక్కుతోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు.

# ఏస్తుక్రిస్తు అందరికి ప్రభువుః ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ





***హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 22:***

ఏస్తుక్రిస్తు అందరికి ప్రభువు అని, క్రిస్మస్ పండుగను అనందోత్సవాల నడుమ జరుపుకోవాలని నాగార్జునసాగర్ నియోజకవ్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి,, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డిలు అన్నారు. శుక్రవారం హాలియాలోని లక్ష్మి నర్సింహా గార్డెన్స్‌లో నిర్వహించిన క్రిస్టియన్ మైనార్టీ సోదరులకు క్రిస్మస్ దుస్తుల పంపిణీ కార్యక్రమం, క్రిస్మస్ వేడుకలలో పాల్గొని మాటాడారు. క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలను తెలిపి, అన్ని వర్గాల పేదలు సంతోషంగా పండుగలను జరుపుకోవాలని తెలిపారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు విందును ఏర్పాటు చేసి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కలిసి వడ్డించారు. పీడీ రాజ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీలు పేర్ల సుమతిపురుషోత్తం, అనుముల పాండమ్మ, భగవాన్ నాయక్, చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, జెడ్పీటీసీ భారతి భాస్కర్ నాయక్, నాయకులు మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఫాస్టర్లు చందులాల్, డేవిడ్ రాజ్, అభిషేక్, తహసీల్దార్ జయశ్రీ, ఎంపీడీవో లక్ష్మి, కౌన్సిలర్లు వర్ర వెంకట్‌రెడ్డి, అంజనేయులు, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, యడవల్లి నరేందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, సాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుకి మాతృవియోగం

***హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 22:***

నల్లగొండ జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి తల్లి అయిన రాములమ్మ శుక్రవారం ఉదయం అకాల మరణం చెందింది. దీంతో పలువురు అమె పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. సాయంత్రం హాలియా వైకుంఠధామంలో అంత్యక్రియలు పూర్తి చేశారు. నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, ఎంపీపీలు పేర్ల సుమతి పురుషోత్తం, అంగోతు భగవాన్‌నాయక్, చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు వర్ర వెంకట్‌రెడ్డి, నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, అన్నెపాక శ్రీనివాస్, నాయకులు కుందూరు వెంకట్‌రెడ్డి, వడ్డే సతీష్‌రెడ్డి, వెంపటి శ్రీనివాస్, రైస్‌మిల్లర్లు కర్నాటి రమేష్, గౌరు శ్రీనివాస్, మహేందర్, హనుమంతు, సముద్రాల వెంకటేశ్వర్లు, వెంకటరమణాచౌదరి, సంతోష్‌రెడ్డి, మధుసూదన్, శ్రీధర్, గుడిపాటి శ్రీనివాస్, జూలకంటి చంద్రారెడ్డి, అర్యవైశ్య నాయకులు మిట్టపల్లి వాసులు, చీదళ్ల లింగయ్య, తేలపోలు శేఖర్, జిల్లా అధికారులు డీఎస్‌వో వెంకటేశ్వర్లు, డీఎం నాగేశ్వర్‌రావు, రితిష్‌చంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం - డిఇ వెంకటకృష్ణయ్య

***గరిడేపల్లి,డిసెంబర్ 22 ప్రభాతవార్త***

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్‌డే నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో డివిజనల్ అధికారి వెంకటకృష్ణయ్య తెలిపారు. గరిడేపల్లి విద్యుత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గ్రీవెన్స్‌డే లో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ గ్రీవెన్స్‌డేను విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇకనుంచి ప్రతి శుక్రవారం విద్యుత్ కార్యాలయాల్లో గ్రీవెన్స్‌డేను నిర్వహించ నున్నట్లు తెలిపారు. వినియోగదారులు అందించే పిర్యాదలలో ఆర్థికపరమైనవి కాకుండ ఇతర సమస్యలుంటే వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని, ఆర్థికపరమైన విషయాలలో ఉన్నతాధికారులకు నివేదిక అందచేస్తామని తెలిపారు. డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో గ్రీవెన్స్‌డే నిర్వహించారని, వీటిలో అధిక బిల్లులు వస్తున్నట్లు ఎక్కువమంది వినియోగ ారులు పిర్యాదులు అందించారని తెలిపారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యుత్ అధికారి రావిరాల నగేష్,స బ్ ఇంజనీర్ సాయికుమార్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గాంధీజీలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

***చండూరు,22డిసెంబర్,ప్రభాతవార్త:***

జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు , గాంధీజి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు శుక్రవారం రామానుజన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కఠిన పేదరికం అనుభవించిన శ్రీనివాస రామానుజన్ ఏనాడు లెక్కల్ని మాత్రం వదల్లేదని , ప్రతిక్షణం ఆలోచిస్తూ ,చేస్తూ అదే జీవితంగా మలుచుకున్నారని తెలిపారు.గణితం అన్ని శాస్త్రాలకు జనని వంటిదని,అందుకే దాన్ని సైన్స్‌లకు మహారాణిగా పిలుస్తారని అన్నారు. గణితం లేకుండా ఈ నాటి ప్రపంచం ఒక్క అడుగైనా ముందుకు వేయలేదని దైనందిన సమస్యలకు పరిష్కారం కనుక్కోవడానికి శాస్త్రసాంకేతికంగా ఉపకరిస్తున్నాయని,ఆ పరిశోధనలకు గణితమే పునాది అని తెలిపారు.అనంతరం విద్యార్థులకు గణిత అంశాలపై క్విజ్ పోటీలను నిర్వహించి ,గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ చెరుపల్లి రామయ్య, స త్య నా రా య ణ మూ ర్తి , వెంకట్రావు, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

***గరిడేపల్లి,డిసెంబర్ 22 ప్రభాతవార్త***



మండలంలోని కీతవారిగూడెం గ్రామలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. మిర్యాలగూడ పట్టణం లోని తాళ్లగడ్డకు చెందిన బంటు శ్రీకాంత్(35) బైక్‌పై మిర్యాలగూడ నుంచి హుజుర్‌నగర్ వైపుకు వెళ్తుండగా కీతవారిగూడె చౌరస్తా వద్ద అడ్డంగా వచ్చిన బైక్‌ను తప్పించబోయి బ్రేక్ వేయడంతో బైక్ పైనుంచి రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మిర్యాలగూడకు చెందిన శ్రీకాంత్ ఇంటీరియర్ డిజైనర్‌గా పని చేస్తున్నాడు. దీనిలో భాగంగా హుజుర్‌నగర్‌లో ఇటివల ఒక షాప్ ప్రారంభించి జీవనం సాగిస్తున్నాడు. శ్రీకాంత్‌కు భార్య,ఇద్దరు ఆడపిల్లలున్నారు.ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు.

# ఇండియా కూటమి దేశ ప్రతిష్టను దిగజారుస్తుంది

..... కొమ్ము వెంకటయ్య

***చందంపేట,22డిసెంబర్,ప్రభాతవార్త:***



ఉప రాష్ట్రపతి , రాజ్యసభ చైర్మన్ జగదీప్ దన్కడ్‌ను హాస్యాస్పద ప్రదర్శన చేసి అవమానపరుస్తూ ఇండియా కూటమి దేశ ప్రతిష్టను దిగజారుస్తుందని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము వెంకటయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అవినీతి స్కాములు లేకుండా భారత దేశాన్ని అత్యున్నత స్థానంలో నిలిపిన దేశ ప్రధానిని, కేంద్ర ప్రభుత్వాన్ని అబాసుపాలు చేయాలని ఇండియా కూటమి చూస్తుందన్నారు. అంతేకాకుండా ఐటి దాడుల్లో రూ.550కోట్లు డబ్బులు పట్టుబడ్డ కాంగ్రెస్ నాయకుడు ధీరజ్ సాహు విషయంపై పార్లమెంటులో చర్చ జరపకుండా కాంగ్రెస్ నాయకులు దేశ ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని కొమ్ము వెంకటయ్య ప్రకటనలో ఆరోపించారు.

# డాన్‌బోస్కో కళాశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

***చండూరు,22డిసెంబర్,ప్రభాతవార్త:***



చండూరు మున్సిపాలిటీలో గల డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో శుక్రవారం క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్ మాట్లాడుతూ జీసస్ పుట్టుక ప్రపంచానికి ప్రేమను పంచిందని, ఈ క్రిస్మస్ ప్రజలందరి జీవితాలలో సంతోషాన్ని నింపుతుందని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ ఫాద్ బాలశౌరి రెడ్డి మాట్లాడుతూ జీసస్ జననం ప్రపంచానికి వెలుగు, ఆనందాన్ని పెంచిందని, భగవంతుడు మానవుడిగా జన్మించి ప్రజలకు ప్రేమ సంతోషాలను పంచాడని, ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాలలో సంతోషాలను నింపుతుందని చెప్పారు. ఈ సందర్భంగా శాంతాక్లాస్ ప్రత్యేక ఆకర్షణగా కార్యక్రమంలో అలరించారు. విద్యార్థిని ,విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలతో అలరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రమేష్, వినోద్‌కుమార్, నరసింహ చారి, శ్రీనివాస్, కిరణ్‌కుమార్, కృష్ణయ్య, మహ్మద్, నాని, అన్విత్, అనిత, మాధురి, సోమేశ్వరి,రజిత పాల్గొన్నారు.

## పథకాలపై రైతులకు అవగాహన

*నడిగూడెం, డిసెంబర్ 22 ప్రభాతవార్త*

వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా మండలంలోని రత్నవరం గ్రామ రైతువేదికలో శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ జ్యోతి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ బాపూజిలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం అందజేసే సబ్సిడీలు, రుణాల గురించి రైతులకు సమాచారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయిల్‌ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని కోరారు. రైతులు ఎఫ్‌పీవోలను ఏర్పాటు చేసుకోవచ్చని నిర్వాహణకు కేంద్ర ప్రభుత్వం రూ. 6 లక్షలు అందజేస్తుందన్నారు. సబ్సిడీ కూడా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలన్నారు. నీటి



వసతిని గమనించి వరి విస్తీర్ణం తగ్గించి పెసర, బొబ్బెర, మినుము, పచ్చ జొన్నలు తదితర పంటలను సాగు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ వాసు, మండల వ్యవసాయాధికారి రాజగోపాల్‌రావు, ఏఈవోలు మౌనిక, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

*నడిగూడెం, డిసెంబర్ 22 ప్రభాతవార్త*



స్తానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో శుక్రవారం ప్రప ంచ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచం గరి ్వంచదగ్గ గణిత మేధావిగా భారతీయుడైన శ్రీనివాస రామానుజన్ కావడం భారతీయులంతా గర్వించ దగ్గ విషయమన్నారు. ఆయన చేసిన పరిశోధనలు, సేవలకు గుర్తింపుగా దేశంలో 2012 నుండి జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులంతా ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గణిత శాస్త్రంతో మానవుల జీవితం ముడిపడి ఉందన్నారు. గణితశాస్త్ర ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ ఆకర్షించాయి. వ్యాసరచన, వక్తృత్వ, కి ్వజ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు సుజాత, నిర్మల, సునీత, భాను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



*మునగాల, డిసెంబర్ 22 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలో గల మాంటిస్సోరి ప్రైమ్ పాఠశాలలో శుక్రవారం ప్రప ంచ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి మండల విద్యాశాఖ అధికారి ఎండి సలీం షరీఫ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం గరి ్వంచదగ్గ గణిత మేధావిగా భారతీయుడైన శ్రీనివాస రామానుజన్ కావడం భారతీయులంతా గర్వించదగ్గ విషయమన్నారు. ఆయన చేసిన పరిశోధనలు, సేవలకు గుర్తింపుగా దేశంలో 2012 నుండి జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులంతా ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గణిత శాస్త్రంతో మానవుల జీవితం ముడిపడి ఉందన్నారు. గణితశాస్త్ర ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. అదే విధంగా మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ తేజస్వి, ఉపాధ్యాయులు రాము, సత్తార్, బాలరాజు, కృష్ణవేణి, విజయలక్ష్మి, కరుణాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం వాయిదా

*పెన్‌పహాడ్, డిసెంబర్ 22 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి నెమ్మాది భిక్షం అధ్యక్షతన శుక్రవారం నిర్వహించనున్న సర్వసభ్య సమావేశం శనివారం నాటికి వాయిదా పడినట్లు ఇంచార్జి ఎంపిడివో బాణాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సమావేశం సమయానికి సభ్యుల కోరం పూర్తి కానందున కేవలం ఇద్దరు ఎంపిటిసిలు, జడ్పీటీసి, కోఆప్షన్ మెంబర్ మాత్రమే హాజరయ్యారని తెలిపారు. దీంతో సమావేశానికి శనివారానికి వాయిదా వేయడం జరిగిందన్నారు. నేడు జరగనున్న సర్వసభ్య సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్‌రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు.

## వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలి

*మునగాల, డిసెంబర్ 22 ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని జిల్లా వైద్యాధికారి కోట చలం పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్లు, మెడిసిన్ స్టాక్ రిజిస్టర్లను, నిల్వ ఉన్న పలు రకాల మెడిసిన్‌లను ఆయన క్లుప్తంగా పరిశీలించారు. హాస్పిటల్‌లో ఉన్న ల్యాబ్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వీరయ్య, డాక్టర్ వైష్ణవి, పిహెచ్‌ఎన్ శారద, సూపర్‌వైజర్ శ్రీనివాస్, సునీత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

*మునగాల, డిసెంబర్ 22 ప్రభాతవార్త*



ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలకు మండలంలోని వైష్ణవ ఆలయాలు ముస్తాబయ్యాయి. మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వారదర్శనం కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ఎస్ఐ లోకేష్, నాయకులు ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను ఎస్ఐ పరిశీలించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తుల తాకిడి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు, బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాలే సామేలు, బోళ్ల రంగారెడ్డి, బత్తుల కిరణ్, పోలిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## నేడు విద్యుత్‌శాఖ గ్రీవెన్స్‌డే

*నడిగూడెం, డిసెంబర్ 22 ప్రభాతవార్త*

స్థానిక విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ కార్యాలయంలో నేడు గ్రీవెన్స్‌డే నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సైదా తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మద్యాహ్నం 1 గంటల వరకు గ్రీవెన్స్‌డే నిర్వహిస్తున్నందున విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి సమస్యలు ఉన్నా ధరఖాస్తులు అందజేయాలన్నారు. ట్రాన్స్‌కో డీఈ, ఏడీఈలు గ్రీవెన్స్‌కు హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ వినియోగదారులు గ్రీవెన్స్‌ను ఉపయోగించుకుని సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

## నేడు జాతీయ రైతు దినోత్సవం

*నడిగూడెం, డిసెంబర్ 22 ప్రభాతవార్త*

మండలంలోని సిరిపురం రైతు వేదికలో నేడు సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ చైర్మన్ మొలుగూరి గోపి తెలిపారు. మండలానికి చెందిన పలువురు అభ్యుదయ రైతులను సన్మానిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బడి బయట పిల్లల సర్వే

*నడిగూడెం, డిసెంబర్ 22 ప్రభాతవార్త*



మండలంలోని చాకిరాల గ్రామంలో శుక్రవారం బడి బయట పిల్లలను గుర్తించేందుకు ఇంటింటి సర్వే చేపట్టారు. 6-14 సంవత్సరాలు, 15-19 సంవత్సరాలు వయస్సు కలిగిన విద్యార్థులను గుర్తించి వారి పేర్లను పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. బడి బయట పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు సహకరించాలని తెల్లబెల్లి కాంప్లెక్స్ పరిధి సిఆర్‌పి నందిగామ రామారావు కోరారు. చదువుపై దృష్టి పెట్టేందుకు పిల్లలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొనసాగతున్న వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రచారం

*అనంతగిరి, డిసెంబర్ 22 ప్రభాతవార్త*

మండల పరిధిలోని పాలవరం గ్రామంలో శుక్రవారం భారత్ వికసిత్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్ బిర్సా ముండా జయంతి నుండి జనవరి 26 వరకు నిర్వహించతలపెట్టిన భారత్ సంకల్ప యాత్ర మన రాష్ట్రంలో డిసెంబర్ 16 నుండి ప్రారంభిసు_్తన్నట్లు ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ జ్యోతి, లీడ్ బ్యాంకు మేనేజర్ బాపూజి, ఎస్‌బిఐ త్రిపురవరం మేనేజర్ శ్రీనివాసరావు, కామన్ సర్వీస్ సెంటర్ అసిస్టెంట్ మేనేజర్ చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చిట్టచివరి పేద ప్రజల వరకు చేరాలని చేయాలని ఆయా పథకాలను వినియోగించుకుని తమ సాంఘిక ఆర్థిక స్థితులను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ అసెంబ్లీ కనీ ్వనర్ కనగాల లక్ష్మీనారాయణ, చింతకుంట్ల సతీష్, చిలుముల అశోక్, సిఎస్‌సి నిర్వాహకులు దొప్ప మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ అయ్యప్పస్వామి అనుగ్రహం పొందాలి

### ..దైవ చింతన మానసిక ప్రశాంతతను ఇస్తుంది
### ...మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,22డిసెంబర్,ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ అయ్యప్పస్వామి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు , దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో అయ్యప్ప దేవా లయంలో పడిపూజ సందర్భంగా మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆయన అన్నారు. అనంతరం రవీంద్రకుమార్‌ను ఆలయకమిటి సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నిల రవికుమార్ , పేర్వాల జంగారెడ్డి బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ జయప్రకాష్ నారాయణ, చింతపల్లి పుల్లయ్య, నల్లగాసు సత్యనారాయణ గుద్దేటి సత్యం, బొడ్డుపల్లి కృష్ణ, చెరుపల్లి జయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే వీరేశంను కలిసిన చిన్నకాపర్తి నాయకులు

### ఎమ్మెల్యేకు శ్రీశైలం ప్రసాదం అందజేత

చిట్యాల రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల్లో నకిరేకల్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన వేముల వీరేశంను చిట్యాల మండలంలోని చిన్న కాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బోయపల్లి వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో ఆగ్రామ నాయకులు శుక్రవారం నకిరేకల్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి శ్రీశైలం భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి వారి లడ్డూ ప్రసాదం అందజేసి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మక్క గణేష్, కోశాధికారి దేశపాక శ్రవణ్, సీనియర్ నాయకులు పెర్క ఈశ్వరయ్య, బోయ లింగ స్వామి, ఆవుల శ్రీను, మహ్మద్ ఉమర్, బొజ్జ శంకర్, మెట్టు నర్సింహ్మ, ఈరమల్ల శ్రీను, పాలిమెర శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద రైతుకు నష్ట పరిహారం చెల్లించాలి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

రాంకీ సంస్థ నిర్లక్ష్యానికి నష్ట పోయిన తనకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన రైతు తన ఆవేదన వ్యక్తం చేశాడు. నార్కట్‌పల్లి నల్లగొండ రహదారిపై ఉన్న చెత్తచెదారాలను తొలగించిన రాంకీ సంస్థ పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో చెత్త చెదారాలను తగలబెట్టారు, కాగా అక్కడే ఉన్న గడ్డివాము పూర్తిగా దగ్ధమవడంతో రైతు ఎంతో ఆవేదనతో తన బాధను వెలిబుచ్చుకున్నారు.ఈ నష్టానికి కారణమయిన తనకు నష్ట పరిహారం చెల్లించాలని ఆయన కోరారు.



## మా ఊరికి బస్సు నడపండి - కల్మల్‌చెర్వు సర్పంచు

గరిడేపల్లి,డిసెంబర్ 22 ప్రభాతవార్త

మా ఊరికి బస్సు నడపండి అని గరిడేపల్లి మండలం కల్మల్‌చెర్వు గ్రామసర్పంచు మూలగుండ్ల విజయసీతారాంరెడ్డి కోరారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతు మండలంలోని అతి పెద్ద గ్రామపంచాయతీలలో ఒకటైన కల్మల్‌చెర్వు గ్రామానికి ఆర్‌టిసి బస్సును నడపాలని కోరారు. ఈవిషయంపై మిర్యాలగూడ డిపో అసిస్టెంట్ మేనేజర్ సంధ్యా రాణికి వినతిపత్రం అందచేసినట్లు ఆమె తెలిపారు. గతంలో కల్మల్‌చెర్వు గ్రామానికి మూడు ట్రి ప్పులు బస్ సౌకర్యం ఉందని దానిని పునరుద్ధరించాలని కోరారు. కల్మల్‌చెర్వు గ్రామం చుట్టు సోమ్లాతండ, శీత్లాతండ,వెవ్వారిగూడెం, మఠంపల్లి మండలం హనుమంతులగూడెం, గంగానగర్, గారకుంటతండ, పరెడ్డిగూడెం లాంటి గ్రామాలున్నాయని ఈగ్రామాలన్నింటికి ఎంతో ఉపయోగం కలుగుతుందన్నారు. బస్సు సౌకర్యం లేకపోవ డంతో వృద్ధులే, విద్యార్థులకు, మహిళలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పుడు మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించిందని, దీంతో ఈచుట్టు పక్కల ఉన్న గ్రామాల్లో వేలాది పేదకుటుంబాలే ఉన్నాయని వారందరికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈవిషయంపై ఆర్‌టిసిఉన్నతాధికారులు స్పందించి కల్మల్‌చెర్వు గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. ఆమె వెంట మూలగుండ్ల మాజీ జడ్‌పిటిసి బచ్చలకూరి మట్టయ్య, మూలగుండ్ల సీతారాంరెడ్డి మీసాల యోహాన్, బాలస్వామి, నరేష్ తదితరలున్నారు.

## ఘనంగా కొలను ప్రవీణ్ గౌడ్ వర్ధంతి

### నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

చిట్యాల రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని పేరేపల్లి గ్రామానికి చెందిన చిట్యాల ఎంపిపి కొలను సునీత మరిది, బిఆర్ఎస్ నాయకులు కొలను వెంకటేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ కొలను సతీష్‌గౌడ్‌ల సోదరుడు కొలను ప్రవీణ్ గౌడ్ ద్వితీయ వర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆగ్రామంలోని ప్రవీణ్ సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆవుల అయిలయ్య, ఎంపిటిసి దేవరపల్లి సత్తిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ రాచకొండ కిష్టయ్య, మాజీ ఎంపిటిసి కోయగూర నర్సింహగౌడ్, దేవాలయం చైర్మన్ బొంతల రామకృష్ణారెడ్డి, ఉపసర్పంచులు ఆనగంటి కిరణ్, బాతరాజు రవీందర్, రైబస మాజీ మండల అధ్యక్షులు దేవిరెడ్డి సుదాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖల అధ్యక్షులు అంతటి శివకుమార్, అరూరి శ్రీశైలం, నాయకులు బూర్గు మల్లేష్, అంతటి వెంకటేష్, గంగాపురం పాండు, కొలను శ్రీనివాస్, బొడిగె శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మెరుగైన ఫలితాలు సాధించాలి

నడిగూడెం, డిసెంబర్ 22 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం జిల్లా ఇంటర్ విద్యా శాఖ అధికారి జానపాటి కృష్ణయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన లెక్చరర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థుల హాజరు శాతం పెంపుకు కృషి చేయా లన్నారు. ఈ ఏడాది ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలు కూడా నిర్వహించనున్నందున తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత శాతం పెంపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సోమయ్య, లెక్చరర్లు పిచ్చిరెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

## రామానుజన్ గొప్ప మేదావి : అద్దంకి సునీల్‌కుమార్

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 22:



శ్రీనివాస్ రామానుజన్ భారతదేశం గర్వించదగ్గ గొప్ప మేదావి అని గణిత ఫోరం జిల్లా అధ్యక్షులు అద్దంకి సునీల్‌కుమార్, జెడ్‌పిహెచ్ఎస్ ఎంఆర్‌సీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరిమల వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాలలో రామానుజ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసంద ర్భంగా మాట్లాడుతూ శ్రీనివాస్ రామానుజన్ అయ్యంగార్ 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేదావులలో ఒకరిని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వట్టే రాములు, సైదానాయక్, సుందరయ్య, లక్ష్మయ్య, గంగాధర, చారి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## టైం పాఠశాలలో రామానుజన్ జయంతి


హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 22:




హాలియా మున్సిపాలిటీలోని టైం పాఠశాలలో రామానుజన్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కత్తి కోటిరెడ్డి అయన చిత్రపటానికి పూలమాలలు వేసి రామానుజన్ గొప్ప తనం గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు పాఠశాలలో గణిత దినోత్సవం

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 22:



అనుముల మండలం పేరూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లోజు సాయిశ్రీ రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గణితంలో క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వర్ణలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉన్నతి కార్యక్రమ పరిశీలన

నడిగూడెం, డిసెంబర్ 22 ప్రభాతవార్త

ఉన్నతి కార్యక్రమ అమలులో భాగంగా సిరిపురం ఉన్నత పాఠశాలను శుక్రవారం మండల నోడల్ ఆఫీసర్ శోభన్‌బాబు సందర్శించారు. ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఉన్నతి కార్యక్రమ విజయవంతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలిచ్చారు. ఉన్నతిలో నేర్చుకున్న అంశాలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమ ఉద్దేశ్యాన్ని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు శౌరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని కలిసిన మండల నాయకులు

*మునుగోడు డిసెంబర్ 22 ప్రభాతవార్త*



నూతనంగా గెలుపొందిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల రెడ్డిని శుక్రవారం మండల నాయకులు హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.మునుగోడు మండల ప్రజలు భారీ మెజార్టీ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో రత్తిపల్లి గ్రామ మాజీసర్పంచ్ రాజేష్‌గౌడ్, గంగోరిగూడెంకు చెందిన గోపగోని పాపయ్య, మహేష్,కిరణ్‌రెడ్డి,స్వామి,పున్నం నరసింహ,వెంకన్న తదితరులున్నారు.

## దేవాలయ అభివృద్దికి రూ.5లక్షల 116 విరాళం అందజేసిన

...లాలు నాయక్

*దేవరకొండ,22డిసెంబర్,ప్రభాతవార్త:*

పట్టణంలో ఉన్న అయ్యప్పస్వామి దేవాలయ అభివృద్ధికి భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేతావత్ లాలు నాయక్ శుక్రవారం అయ్యప్ప స్వామి 37వ మండల పూజ మహోత్సవం సందర్భంగా పాల్గొని రూ.500116 దేవాలయ కమిటి సభ్యులకు భారీ విరాళం అందజేసి స్వామివారిపై తనకున్న భక్తిని చాటిచెప్పారు.అంతేకాకుండా ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు లాలు నాయక్‌ను శాలువాతో సన్మానించి , అభినందనలు తెలిపారు.

## ఘంనంగా అయ్యప్పస్వామి 37వ మండల పూజా మహోత్సవం

..భారీగా తరలివచ్చి పూజలో పాల్గొన్న భక్తులు

ఫోటో:3,4

*దేవరకొండ,22డిసెంబర్,ప్రభాతవార్త:*



దేవరకొండ పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో 37వ మండల పూజా మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మండల పూజా కార్యక్రమానికి భారీగా భక్తులు తరలివచ్చి స్వామివారి పూజలో పాల్గొన్నారు. యజ్ఞం,పూర్ణాహుతి, అభిషేకం , స్వామి వారి భజనలు, అనంతరం మహాపడి పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది.మండల పూజా కార్యక్రమానికి అయ్యప్ప స్వాములతో పాటు దేవరకొండ పట్టణం,వివిధ గ్రామాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు ,ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి దేవాలయం స్వామి నామస్మరణతో మారుమ్రోగింది. భక్తులు తమతమ మొక్కులు తీర్చుకున్నారు.

## వెలుగులు నింపనున్న మద్యం నిషేధం

–ఏకగ్రీవ తీర్మానం చేసిన మహిళలు

*మునుగోడు డిసెంబర్ 22 ప్రభాతవార్త*

చీకటిమామిడిలో మద్యం నిషేధం ప్రజల్లో వెలుగులు నింపనుంది. ఎన్నికల ముందే మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్‌షాపులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి ప్రకటన చేసిన విషయం విదితమే.శుక్రవారం గ్రామంలో గ్రామస్థులు, మహిళలు మద్య నిషేధానికి ఏకగ్రీవ తీర్మానం చేశారు.స్వచ్ఛ ందంగా బెల్ట్‌షాప్ నిర్వాహకులు బంద్‌కు ముందుకు రావడంతో గ్రామస్థులు అభినందించారు.బెల్ట్‌షాప్‌ల నిరూ మ్రలనకు నడుం బిగించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ తాటికొండ సంతోష మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్‌షాప్‌ల వలన పేద కుటుంబాలు రోడ్డునపడ్డాయన్నారు. యువత మద్యం మత్తులో చిక్కి ప్రాణాలు కోల్పోయారన్నారు.మద్యం మత్తులో మరణించ డంతో మహిళలు,చిన్నారులు అనాధలుగా



మారారన్నారు.అనంతరం మహిళలు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార ్యక్రమంలో మాజీ సర ్పంచ్ పాలకూరి యాదయ్యగౌడ్, ఏరుకొండ శ్రీరాములు, పగిళ్ల నరేష్,వెంకన్న,మారగోని నరిసింహ,బోయిపల్లి యాదగిరి,గీత,ఎల్లమ్మ, సంతోష,ప్రమీల, రాములమ్మ, లలిత, యాదమ్మ, మారమ్మ,నాగమ్మవసంత తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జెండర్ ఈక్వాలిటీ, సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమం

*చండూరు/గట్టుప్పల,22డిసెంబర్,ప్రభాతవార్త:*

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్మకన్నెలో గత రెండు నెలలుగా శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహిస్తున్న సెల్ఫ్ డిఫెన్స్,జెండర్ ఈక్వాలిటీ శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా గట్టుప్పల మండల విద్యాధికారి గురువారావు పాల్గొని మాట్లాడుతూ చదువు ఒక్కటే ప్రధానం కాదని,వినయం,క్రమశిక్షణ, అదేవిదంగా జెండర్ ఈక్వాలిటీ పాటించాలని , సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవాలన్నారు.మహిళలను అన్ని రంగాలలో ప్రోత్స హించాలని విద్యార్థులకు సూచించారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, వారిని పురుషులతో సమానంగా చూడాలని, విద్యార్థి దశనుండే ఇలాంటి జెండర్ ఈక్వల్‌ను పాటించాలని అన్నారు. అదేవిదంగా తనను తానను రక్షించుకునేవిదంగా సెల్ఫ్ డిఫెన్స్ మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఎస్‌ఎంసి చైర్మన్ భీమనపల్లి రమేష్ మాట్లాడుతూ పాఠశాలలో జెండర్ ఈక్వాలిటీ ,సెల్ఫ్ డిఫెన్స్ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం



సంతోషకరమన్నారు. విద్యార్థి దశలోనే ఇలాంటి విషయాలపట్ల అవగాహన కల్పించడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలు నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంకెఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్

*దేవరకొండ,22డిసెంబర్,ప్రభాతవార్త:*



దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌ను ఎంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి కళాశాల అధ్యాప, అధ్యాపకేతర బృందం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవి మాట్లాడుతూ ఎమ్మెల్యే తమ కళాశాల పూర్వ విద్యార్థి కావడం కళాశాలకు గర్వకారణమని అన్నారు. కళాశాలను వీక్షించడానికి రావాలని, ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనాలని ఎమ్మెల్యే బాలు నాయక్‌ను ఆహ్వానించారు.

## కోవిడ్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎంపిపి

*బీబీనగర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త*



రాష్ట్రంలో కోవిడ్ వ్యాధి మళ్లీ వ్యాప్తి చెందుతున్న తరుణంలో వైద్య బృందంతో పాటు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కోవిడ్ పట్ల మండలంలో తీసుకున్న జాగ్రత్తలను గుర్తు చేస్తూ ఇకపై మరింత పకడ్బందీగా కోవిడ్ వ్యాధి వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు మాస్కు ధరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీవాణి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులున్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

*బీబీనగర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామంలో పాఠశాల విద్యార్థులకు చక్రధర్‌గౌడ్ జన్మదినం సందర్భంగా పుసతకాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కసగోని వంశీగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

## ముక్కోటికి ముస్తాబైన ఆలయాలు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త*

"ముక్కోటి ఏకాదశి" పర్వదినాన్ని పూరస్కరించుకుని వైకుంఠ ద్వార దర్శనానికి మండలంలోని అన్ని వైష్ణవ అలయాలు ముస్తాబయ్యాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా సూర్యుని ప్రయాణం దిశ మారినప్పుడు శ్రీ మహావిష్ణువు యోగనిద్రనుండి నుండి మేల్కొని సర్వలోకాలను తన కరుణా కటాక్ష వీక్షణాలతో చల్లచూస్తారని, ఆయనను ఈ రోజు ఉత్తర ద్వారం గుండా దర్శిస్తే సర్వ పామనాశనమనే ఇతిహాసం మన పురణాలలో కలదు, ఇటువంటి పర్వదినంను పురస్కరించుకుని శనివారం తెల్లవారుఝామునే సూర్యోదయానికి ముందే స్వామి వారిని ఉత్తరద్వారం గుండా దర్శించడానికి అన్ని ఆలయాలు కూడా ముస్తాబవుతున్నాయి.మండల కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ఉత్తరద్వార దర్శనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.అదేవిధంగా నూతనంగా నిర్మితమైన మండలంలోని మాంద్ర చిన్నతుమ్మలగూడెం కక్కిరేణి శివారులో గల స్వర్ణగిరి శ్రీ పట్టాభిరామాలయంలో యాదాద్రి ఆలయ విశ్రాంత అర్చకులు కారంపూడి నర్సింహ్మాచార్యుల ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ శ్రీ రామదాసు సేవా సమితి అధ్యక్షుడు ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మలు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ప్రతిపక్ష పార్టీ ఎంపీలను సస్పెండ్ చేయడం దుర్మార్గం

ప్రభాతవార్త- బాలసముద్రం:

ఏఐసిసి, టిపిసిసి ఆదేశాల మేరకు శుక్రవారం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, పార్లమెంట్ ప్రతిపక్ష పార్టీల ఎంపీలను అకారణంగా పార్లమెంట్ నుండి సస్పెన్షన్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాటాడుతూ పార్లమెంట్‌లో భద్రత వైఫల్యంపై కేంద్ర హోమ్ మంత్రి ప్రకటన చేయాలని డిమాండ్ చేసినందుకు పార్లమెంట్ ఉభయ సభల్లో ఎంపిలపై సస్పెన్షన్ దారుణమని డిసెంబర్ 13న



లోక్ సభలోకి చొరబడ్డ వారికి పాస్‌లు ఇచ్చిన బిజెపి ఎంపి ప్రతాప్‌సింహపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా హోమ్ శాఖామంత్రి ప్రకటనను కోరిన ఇండియా కూటమి ప్రతిపక్ష పార్టీ ఎంపిలను సస్పెండ్ చేయడం విడ్డూరంగా ఉంద న్నారు. ప్రతిపక్షం లేకుండా పార్లమెంట్‌లో మోడీ సర్కార్ కీలక చట్టాలను ఎలాంటి చర్చలేకుండా ఇష్టం వచ్చినట్లు ఆమోదించుకోవచ్చని మోడి ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై దాడి చేసిందన్నారు. ఎంపిలను సస్పెండ్ చేయడం ద్వారా మొత్తం ప్రజాస్వామిక సంప్రదాయాలను మోడి ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ప్రభుత్వ నియంతృత్వం పరాకాష్టకు చేరిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్‌యాదవ్, పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయశ్రీ, రజాలి, టిపిసిసి కార్యదర్శి సయ్యద్ రజాలి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మిర్జా అజీజు ల్లాబేగ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, టిపిసిసి ఓబిసి డిపార్టుమెంట్ కార్యదర్శి పులి రాజు పాల్గొన్నారు.

# విద్యార్థులు గణిత భావనలను అన్వయించుకోవాలి

మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్22,ప్రభాతవార్త

విద్యార్థులు గణిత భావనలను తమ నిజజీవితంలో అన్వయించుకోవాలని మాధవపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంకా బద్రి నారాయణ అన్నారు. శుక్రవారం శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ ఆలోచనా విధానాలను, పిల్లల్లో కచ్చితత్వాన్ని, వేగంగా పనిచేసే తత్వాన్ని, జీవన నైపుణ్యాల మెరుగుదలకు, పిల్లల్లో క్రమశిక్షణ అభివృద్ధికి అన్నిశాస్త్రాలతో సంబంధం ఉన్నటువంటి గణిత శాస్త్ర బోధన అవసరమన్నారు. ముఖ్యంగా జీవిత లక్ష్యాల సాఫల్యతకు గణితం అనివార్యమన్నారు. శ్రీనివాస రామానుజన్ జీవిత విషయాలతో పాటు నిత్య జీవితంలో గణితం ద్వారా తార్కిక ఆలోచన, క్రమశిక్షణ లాంటి విషయాలను అన్వయించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్నేహలత, సుజాత, దుర్గయ్య, నాగరాణి, ప్రవీణ్‌కుమార్, రాజేందర్‌లు పాల్గొన్నారు.కాగా మండలంలోని అమనగల్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు కళ్లెం వెంకట్‌రెడ్డి, గుగులోతు సత్యశంకర్‌ల ఆధ్వర్యంలో గణిత



దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణిత పట్ల విద్యార్థుల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆటలు ఆడుకున్నట్లుగానే అందులోలెక్కలు కూడా ఇమిడి ఉంటాయని తెలియజేసేందుకు రంగవల్లుల పోటీలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపద్యాయులు బలాష్టి రమేష్, భూక్య బాలాజీ, యుగంధర్, శ్రీనివాస్, అరుణ, షమీం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పంటల దిగుబడి కోసం భూసార పరీక్షలు తప్పనిసరి

చిట్యాల, డిసెంబర్ 22, ప్రభాతవార్త

పంటల దిగుబడి కోసం భూసార పరీక్షలు తప్పనిసరి చేసుకోవాలని ఇఐఐ డైరెక్టర్ డాక్టర్ జగన్మోహన్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శిరీష, డాక్టర్ ప్రసాద్ రావు, జిల్లా శాఖ అధికారి విజయ భాస్కర్‌లు అన్నారు. మండలంలోని గుంటూరుపల్లి గ్రామంలో శుక్రవారం నాబార్డ్ వారి ఆర్థిక సహకారంతో ఎక్స్ టెన్షన్, ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ అధికారులు పాల్గొని డిజిటల్ సేవల ద్వారా రైతుల లాభాదాయకతను పెంపొందించే ప్రజెక్టులో భాగంగా రైతులకు అవగాహన, శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మొబైల్ అగ్రి సపోర్ట్, సర్వీస్ సేవలను అందించే వ్యాన్ను







రైతులకు ప్రదర్శించారు. అలాగే మట్టి నమునాల సేకరణ, భూసార పరీక్షల ఆవశ్యకత, వాతావరణ సంబంధిత సమాచార విస్తరణ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు శాస్త్రవేత్తలతో చర్చించే సదుపాయం, వ్యవసాయంలో డ్రోన్ పద్ధతి వినియోగంపై అవగాహన, మార్కెటింగ్ సమాచార విస్తరణపై శిక్షణ ఇవ్వడం జరిగింది. సమావేశంలో డాక్టర్ దిలీప్ కుమార్, డాట్ సెంటర్ శాస్త్రవేత్త, నాబార్డ్ అధికారి రవికుమార్, ఎల్‌డి ఎం.తిరుపతి, సంజీవరావు, హార్టికల్చర్ అధికారిణి పి.రాణి, సర్పంచ్ వాటి రాణి వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ రమణ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## సైన్స్‌కు సమాజానికి అవినాభావ సంబంధం

### -కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 22 ప్రభాతవార్త :

సైన్స్ సమాజం ఒకదానితో ఒకటి అవినాభావ సంబంధం కలిగి ఉంటాయని ఈ రెండింటిని వేరు చేయడం అసంభవమని కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. శుక్రవారం శ్రీనివాస రామానుజ జన్మదినాన్ని



పురస్కరించుకుని అంతర్జాతీయ లెక్కల దినోత్సవ కార్యక్రమాన్ని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లెక్కల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య రమేష్ మాట్లా డుతూ డాక్టర్ బాలగోపాల్ మ్యాథ మెటిక్స్ ఆచార్యులే అయిన ప్పటికీ సామాజిక శాస్త్రాలను సమాజాన్ని విస్తృతంగా అధ్యయం చేశారని అన్నారు. శ్రీనివాస రామానుజ గొప్ప మ్యాథమె టిషియన్ ఆయన తన తక్కువ జీవితంలో ఎన్నో విజ యాలను సాధిం చాడని అన్నారు. కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐల య్య, వైస్ ప్రిన్సిపాల్ హనుమంతు, మ్యాథ మెటిక్స్ విభాగం ఇన్‌చార్జి అధిపతి డా.అంజ న్‌రావు మాట్లాడారు. కార్యక్ర మంలో అధ్యా పకులు డా.సౌజన్య, డా.నాగయ్య, డా.రవీందరన, శ్రీలక్ష్మీ, మంజుల పాల్గొన్నారు.

## నేషనల్ ఇంటర్ డిస్టిక్ మీట్

ప్రభాతవార్తప్రతినిధి మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా డిస్టిక్ అథ్లెటిక్స్ అసోషియేషన్ అధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఈనెల 27న ఉదయం 9గంటలకు ప్రారంభమవుతాయని అసోషియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు.ఇందులో అండర్ 14 అండ్ 16 సంవత్సరాల బాలబాలికలను జిల్లా స్థాయి ఎంపికలు జరుగుతాయని తెలిపారు.ఇందులో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఫిబ్రవరి 2024లో గుజరాత్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో మన జిల్లాతరుపున పాల్గొంటారని అన్నారు.27న ఎన్టీఆర్ స్టేడియంకు వచ్చే క్రీడాకారులు తప్పనిసరిగావయస్సు ధృవీకరణ పత్రంను తమ వెంట తీసుకుని రావాలని కోరారు.

## స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్,డిసెంబర్22,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా కోర్టులో స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ పోస్టు భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరకాస్తు కోరుతున్నట్లు జిల్లా ప్రిన్సిపల్ , సెషన్స్ జడ్జి చంద్రశేఖరప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు నేరుగా మహబూబాబాద్ జిల్లా కోర్టు కార్యాలయానికి 17/1/2024 సాయంత్రం 5గంటల లోపు చేరే విధంగా ధరకాస్తులను పంపించాలన్నారు.ఆ తర్వాత వచ్చిన ధరకాస్తులు తిరస్కరించబడుతాయన్నారు. ఈ పోస్టుకు లా, డిగ్రీ లీగల్, మెజిస్టీరియల్ అనుభవం కలిగి ఉండాలన్నారు. పూర్తి వివరాలకు జిల్లా కోర్టు అడ్మినిస్ట్రేషన్ విభాగంలో సంప్రదించాలన్నారు.

## పార్టీని గ్రామాల్లో బలోపేతం చేయాలి

### -కార్యకర్తలను కంటికిరెప్పాలా కాపాడుకుంటా

### -పార్టీ వర్గీయులకు ఎమ్మెల్యే పిలుపు

పరకాల, డిసెంబర్ 22, ప్రభాతవార్త



పరకాల నియోజకవర్గ పొరుదలని గ్రామాల్లో పార్టీ బలహీనంగా ఉంటే పార్టీ వర్గీయులు బలోపేతానికి కృషి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం క్యాంపు కార్యాలయంలో పరకాల దామెర మండలాల అధ్యక్షులతో వేరువేరుగా సమావేశం నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో బూతుల వారిగా సమీక్షించారు.పార్టీ బలహీనంగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.అనంతరం ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టపడి పట్టుదలతో పనిచే యడం వల్లే తాను ఎమ్మెల్యేగా గెలుపొందానని తన గెలుపు కార్యకర్తలకు అంకితం అని అన్నారు.ఈ సమవేశంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, జిల్లా నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు పరకాల దామెర పరకాల పట్టణ,ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికై మంత్రులకి వినతి

వెంకటాపురం(నూగూరు),డిశంబర్22,ప్రభాతవార్త:





మండలంలో నెలకొన్న పలు సమస్యల పరిష్క రానికై చొరవ చూపాలని మంత్రులు సీతక్క, పొంగు లేటి శ్రీనివా సరెడ్డిలను శుక్రవారం నాడు జిల్లా కాంగ్రెస్ ఉపా ధ్యక్షుడు మన్యం సునీల్‌బాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిడెం సాంబశివరావు(శివ) కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ వినతిపత్రంలో ఎదిరలో ఉన్న సమ్మక్క సారలమ్మ,పగిడిద్దరాజు దేవాలయాలను మేడారంకి ఉపఆలయాలు గుర్తించాలని,రైతులు పొలాల్లోకి వెళ్ళే దారులని ఎన్ఆర్‌జిఎస్‌లో అభివృద్ధి చేయాలని అలాగే ధరణి ద్వారా ఏజెన్సీలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకి పరిష్కరం చూపాలని కోరారు దీనికి సానుకూలంగా స్పందించిన ఇరువురు మంత్రులు త్వరలోనే వీటిపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది అని క్షేత్రస్థాయిలో నెలకొన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తాం అన్నారు.

# మానవుని మనుగడ గణితంతో ముడిపడి ఉంది

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి ఉత్సవాలు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

భారతదేశానికి చెందిన ప్రసిద్ధ గణితశాస్త్రజ్ఞులు శ్రీనివాస రామానుజన్ గణితశాస్త్రానికి చేసిన సేవలకు నివాళులుగా ఆయన జయంతిని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవడం మన అందరి అదృష్టమని, మానవ మనుగడ ముడిపడిన గణితశాస్త్రం అన్ని శాస్త్రాలకు, అభివృద్ధికి మూలమని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చొల్లేటి గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా గణిత విభాగ ద్విపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రామానుజన్ గణితశాస్త్రానికి చేసిన సేవలను కొనియాడుతూ విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగు జాడల్లో నడిచి మరిన్ని ఆవిష్కరణలు చేసి అందరికీ అందుబాటులో గణితాన్ని నేర్పడానికి మరిన్ని సులభపద్ధతులను కనుగొని చరిత్రలో నిలవాలని సూచించారు. రసాయన, భౌగోళిక, ఆర్థిక శాస్త్రాలలో మరియు ఇతర రంగాలలో కూడా గణితం యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించి ఆధ్యాపకులు మరియు విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం ఉత్సవంలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను




అందజేశారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ ఆర్ఎస్ బుట్టి, గణిత శాస్త్ర విభాగాధిపతి డా॥ మద్దిలేటి , చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ డా॥ఉపేందర్ రెడ్డిలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్రను ఆధారంగా తీసిన చిత్రం " ద మ్యాన్ హూ నోస్ ఇన్ఫినిటీ"ని తప్పక అన్ని పాఠశాలల విద్యార్థులకు చూపించాలని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా॥హైమావతి, డా॥ ఏ.శ్రీనివాస్, డా॥కిరణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

అనంతగిరి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



మండల పరిధిలోని త్రిపురవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రప ంచ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు పొనుగోటి కోటయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం గరి ్వంచదగ్గ గణిత మేధావిగా భారతీయుడైన శ్రీనివాస రామానుజన్ కావడం భారతీయులంతా గర్వించదగ్గ విషయమన్నారు. ఆయన చేసిన పరిశోధనలు, సేవలకు గుర్తింపుగా దేశంలో 2012 నుండి జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులంతా ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సర్వీసులను పెంచాలి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త




నార్కట్‌పల్లి మండలం నుండి నల్లగొండ జిల్లా కేంద్రంలో విద్యను అభ్యసించడానికి, అపేద విధంగా తమ జీవనోపాధి కోసం వివిధ రకాలుగా పనులు చేసుకునే వారు ప్రతి రోజు ఉదయం ఒకే సమయానికి నల్లగొండకు వెళ్ళవలసి రావడంతో ఆ సమయంలో ఆర్టీసి బస్సులో ప్రయాణం చేసే వారికోసం రద్దీగా ఉండే సమయానికి సర్వీసులను పెంచాలని నార్కట్‌పల్లి బస్‌డిపో మేనేజర్‌ను కోరుతున్నారు విద్యార్థులు మరియు మండల వాసులు. ఒక వైపు వేళకు వెళ్ళాలన్న తొందర మరో వైపు తక్కువ సర్వీసులు వెరసి ఫుట్‌బోర్డ్ ప్రయాణమని , అది ఎంతో ప్రమాదంతో కూడినదని వారు అంటున్నారు. ఇప్పటికే తక్కువ సర్వీసుల కారణంగా బస్సులు రద్దీగా ఉంటున్నా యంటే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రవేశ పెట్టడంతో ఇదివరకు ఆటోలలో కానీ మరే ఇతర రవాణా సదుపాయాల ద్వారా వెళ్ళే మహిళలు కూడా బస్సులోనే ప్రయాణి స్తుండడంతో మరింత రద్దీ పెరిగిందని , వెంటనే డిపో మేనేజర్ స్పందించి రద్దీ సమయాలకు గాను సర్వీసులను పెంచాలని కోరారు. ప్రజల కోరిక మేరకు బస్సు సర్వీసులను పెంచడానికి మేనేజర్ చర్యలు చేపట్టాలని పలువురు ప్రజా ప్రతినిధులు కూడా కోరారు. ఫుట్‌బోర్డింగ్ కష్టాలు ఒక నైనా తప్పుతాయేమో వేచిచూడాల్సిందే మరి...

# ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం

చిట్యాల రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:



పేద ప్రజల పక్షాన సమస్యల పరిష్కారానికి సిపిఐ నిరంతరం పోరాటాలను చేస్తుందని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. చిట్యాల మండలం ఎలికట్టె గ్రామంలో శుక్రవారం జరిగిన ఆపార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 26న సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగ నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆపార్టీ గ్రామశాఖ కార్యదర్శి సాగర్ల సత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి అక్బర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు జహంగీర్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ షరీఫ్, మండల బిసి హక్కుల సాధన సమితి అధ్యక్షులు రావుల చినవెంకన్న, కొండపల్లి కృష్ణ, ఉయ్యాల మల్లేష్, మర్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

చిట్యాల రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:


చిట్యాల మండలం నేరడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసంద ర్భంగా పాఠశాల విద్యార్థులు గణిత రంగోలి, గణిత మేళాతో విద్యార్థులు విజ్ఞాన, వైజ్ఞానికి కృత్యాలతో కూడిన ప్రయోగాలతో ప్రదర్శనలను నిర్వ హించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలతోపాటు, ఉప న్యాసాలు, నృత్యాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిభ కన బర్చిన విద్యార్థులను ఆపాఠశాల హెచ్ఎం జి. రాంమోహన్, గణిత ఉపాధ్యా యుడు దాసరిశ్రీరాములు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా



యులు డాక్టర్ సీనయ్య, మల్లికార్జున్, రవినా, అప్రోచ్, ధర్మందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన

కోదాడ రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని రైతులందరూ బోరు బావులలో ఉన్న నీటి లభ్యతను బట్టి వరి సాగు చేయాలని, మెట్ట ప ంటలైన మినుము, బొబ్బెర, పెసలు సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని మండల వ్యవసాయాధికారిణి పాలెం రజిని తెలిపారు. శుక్రవారం మండలంలోని కోదాడ, చిమిర్యాల రైతు వేదికల్లో రైతులతో మాట్లాడుతూ వరి పంటలో జింక్ లోపం, మొగి పురుగు నివారణ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. పంట వేసిన వెంటనే క్రాప్ బుకింగ్ యాప్‌లో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో రైతులకు పంటలు, ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు నగేష్, యూసఫ్, రైతులు పాల్గొన్నారు.

# ప్రభాస్ సినిమా విజయోత్సవ ర్యాలీ

## "సాలార్" విడుదల సందర్భంగా యువకుల ఆనందోత్సాహాలు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

యువత అభిమాన్ నటుడు ప్రభాస్ నటించిన "సాలార్ " సినిమా శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతున్న సందర్భంగా నార్కట్‌పల్లి పట్టణ యువకులు ప్రభాస్ అభిమానులు సినిమా విజయవంతంగా ప్రదర్శించ బడాలని , ప్రజలు సినిమాను ఆదరించాలని కోరుతూ పట్టణ కేంద్రంలో భారీ ర్యాలీని నిర్వహించారు. నల్లగొండ రోడ్డు వద్ద సాలార్ భారీ కటౌట్‌ను ఏర్పాటు చేసి ప్రభాస్ ముఖాన్ని పోలిన మాస్కులను ధరించి శుభాకాంక్షలు తెలుపుతూ ర్యాలీని నిర్వహించారు. ప్రభాస్ అభియాన సంఘం అధ్యక్షుడు మట్టిపల్లి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో శంకర్, నాగరాజు, రవి, వెంకన్న, నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.



# నేలపట్లలో దివీస్ ఉచిత వైద్య శిబిరం

చౌటుప్పల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో దివీస్ యాజమాన్యం సౌజన్యంతో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి తడక పారిజాత మోహన్ వైద్య శిబిరాన్ని ప్రారంభించగా వైద్యులు డా॥జయంత్‌కుమార్ వైద్య పరీక్షలను చేసిన తర్వాత ఉచిత మందులను పంపిణీ చేశారు. స్కూల్ విద్యార్థులకు సమకూర్చిన స్కూల్ బ్యాగులు, పాదరక్షలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.



# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్‌డే

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 22 (ప్రభాతవార్త)

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే నిర్వహించినట్లు విద్యుత్‌శాఖ హుజూర్‌నగర్ డిఈ ఎన్.వెంకటకృష్ణయ్య అన్నారు.ఆయన శుక్రవారం నేరేడుచర్లలోని విద్యుత్‌శాఖ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో వినియోగదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులు గ్రీవెన్స్‌డేను ఉపయోగించుకొని విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.గ్రీవెన్స్‌డేలో 23 ఫిర్యాదులురాగా వీటిలో అధిక బిల్లులు తగ్గించాలని ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు వచ్చాయి.విద్యుత్‌స్తంభాలు మార్చాలని పలువురు వినియోగదారులు దరఖాస్తు చేసుకున్నారు.గ్రీవెన్స్ డేలో నేరేడుచర్ల విద్యుత్‌శాఖ ఏఈ పందిరి శ్రీనివాస్,సబ్ ఇంజనీర్ మల్లెంపల్లి గురవయ్య,సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్,విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రామాపురంలో ఉచిత మెగా వైద్య శిబిరం

మేళ్ళచెరువు డిసెంబర్ 22 (ప్రభాతవార్త)

మండలంలోని రామాపురంలోగల ప్రియాసిమెంట్ వైద్యశాల ప్రాంగణంలో శుక్రవారం హైద్రాబాద్ యశోద హాస్పటల్‌వారి 25మంది సీనియర్ వైద్యులచే ఉచిత మెగావైద్యశిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంల ోరామాపురం,రేవూరు,యతిరాజపురంతండా,కప్పలకుంటతండా,దుబ్బతండా,శివబాలాజీతండ,సాదు తండా,జగ్గుతండా,హేమ్లతండా గ్రామాలకు చెందిన సుమారు 1000మంది ప్రజలకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేసి భోజన సౌకర్యం ఏర్పాటుచేసి అందరికీ అన్ని గ్రామాలకు వాహన సౌకర్యం కల్పించారు.ఇట్టి మెగా శిబిరంను పరిశ్రమ జనరల్ మేనేజర్ గుర్రవ్వ జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు.పరిశ్రమ పరిసర గ్రామాల అభివృద్ధికి ఎల్లప్పుడు సహకరిస్తామని ఉచిత వైద్యం అందించేందుకు రామాపురంగ్రామంలో అన్ని సౌకర్యాలతో ఆస్పత్రిని ఏర్పాటు చేశామని,ప్రజలందరికీ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమ అధికారులుశ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరావు,డాక్టర్ రజనీకాంత్,డాక్టర్ చంద్రకాంత్,డాక్టర్ నాగేశ్వరమ్మతోపాటు 25మంది వైద్యనిపుణులు,పరిశ్రమ అధికారులు, ప్రజాప్రతినిధులు,పెద్ద సంఖ్యలో వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మాటలను వక్రీకరించారు

శాలిగౌరారం 22 (ప్రభాతవార్త)

తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మా పార్టీ నాయకులు, మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ మాటలను వక్రీకరించారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జరిగిన తొమ్మిది సంవత్సరాలలో పార్టీలకతీతంగా జెండాలను అతీతంగా గాదరి కిషోర్‌కుమార్ పనిచేయడం జరిగిందని అన్నారు. ఏనాడు కూడా కొట్లాటలను కానీ దేన్ని ప్రోత్సహించలేదని తెలిపారు. మీరు అధికారంలోకి రాకముందు ఆరు గ్యారంటీలని తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి మోసపూరిత వాగ్దానాలు ఇచ్చారు కాబట్టి ఎలక్షన్ల ముందు మీరే చెప్పారు ఎవరైనా లోన్లు తీసుకోకపోతే ఇప్పుడు వెళ్లి తీసుకోండి డిసెంబర్ 9 నాడు 2 లక్షల రుణమాఫీ చేస్తా అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పడం జరిగిందన్నారు. మొదటి క్యాబినెట్లోనే మెగా జాబ్ మేళా టిఎస్పి ఏర్పాటు చేస్తాం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారని తెలిపారు. మీరు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేరు కాబట్టి ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ ఆరు నెలల్లో ప్రభుత్వం పడిపోయి అవసరమైతే ఉప ఎన్నికలు వస్తే మీరంతా సిద్ధంగా ఉండాలని మాజీ శాసన సభ్యులు కిషోర్‌కుమార్ అన్నారు. మీరు ఆ మాటలను ఏదో వక్రీకరించి ఇక్కడున్న ఎమ్మెల్యేకు ఏదో అవుతుందని ఊహించుకున్నారని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మీద వ్యతిరేకత మొదలైందని ప్రభుత్వం పడిపోతుంది కాబట్టి ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని చెప్పారని తెలిపారు. సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలలో వ్యతిరేకత మొదలైందని అది తప్పించుకోవాలని మాత్రమే మా నాయకుడు కిషోర్‌కుమార్ మీద బిఆర్ఎస్ పార్టీని బదనం చేయాలని మీరు ముందుకు పోతున్నారు అది మంచి పద్ధతి కాదని అన్నారు. అవసరమైతే రాబోయే రోజులలో మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే మిమ్ములను తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు శాలిగౌరారం మండల ప్రజలు తరిమి కొట్టే రోజులు ముందు ఉన్నాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి పాటుపడేటోళ్లు అయితే మీరు ఇచ్చిన హామీలు నిలబెట్టే విధంగా పనిచేయండని అన్నారు. ఎప్పుడైన ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధంగా ఉంటామని మళ్ళీ గాదరి కిషోర్‌కుమార్ మీద ఎవరైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# మందుల సామెల్ పట్ల అనుచిత వ్యాఖ్యలు మానుకో కిషోర్

శాలిగౌరారం 22 (ప్రభాతవార్త)

ఇటీవలే తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మాట్లాడుతూ నేను చదువుకున్న వాడినని నాకు అన్ని తెలుసు అని బాగానే మాట్లాడావు. కానీ 11 నెలల్లో బై ఎలక్షన్ వస్తాయంటే దాంట్లో దాగి ఉన్న కుట్ర వివరాలు ప్రజల ముందు బహిర్గతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటమి సహజం కానీ కావాలని మందుల సామెల్ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో ప్రజల చేత ఎన్నుకోబడిన మందుల సామెల్ పట్ల అహంకారంగా వీధి రౌడీలాగా బెదిరింపు రాజకీయాలు చేసే బుద్ధి మానుకో గాదరి కిషోర్. నిజంగా నీవు చదువుకున్న వ్యక్తి అయితే ఈ పది సంవత్సరాల పేరు మీద ఒక్కరోజైన నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించావా లేక ఒక్కరికైన ఉద్యోగం ఇప్పించావా నీకు మాత్రం ఒకనికి ఉద్యోగం కావాలి. తిరుమలగిరి సభలో మాదిగల పట్ల కొడుకులు అని అవమానకరమైన వ్యాఖ్యలు చేసినందుకు ఈ ఎన్నికల్లో నీకు మాదిగల పాపం తగిలిందన్నారు. మందుల సామెల్ పట్ల ఇంకోసారి బెదిరింపు రాజకీయాలు చేస్తే మొన్న జరిగిన ఎన్నికలే కాదు భవిష్యత్తులో ఎక్కడ పోటీ చేసిన నీకు ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామెల్ మీద ఈగ వాలిన ఏమి జరిగిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మరియు అతని అనుచరులదే బాధ్యత అని తెలిపారు.

# నేడు శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉత్తర ద్వారదర్శనం

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 22 (ప్రభాతవార్త)



ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఈనెల 23న శనివారం నేరేడుచర్లలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారదర్శనం,తిరుప్పావైపారాయణం,లక్ష తులసి అర్చన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ధర్మకర్తలు పాల్వాయి శ్రీనివాసరావు,పాల్వాయి రమేష్,ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రిలు శుక్రవారం తెలిపారు.ముక్కోటి ఏకాదశి పర్వదినాన నిర్వహించే ఈ కార్యక్రమాలు భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# శ్రీలక్ష్మినర్సింహస్వామివారికి వైభవంగా పాలాభిషేకం

మేళ్ళచెరువు డిసెంబర్ 22 (ప్రభాతవార్త)



స్థానిక శ్రీగోదాభూనీళా సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో,శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం శ్రీలక్ష్మినర్సింహస్వామివారికి పాలాభిషేకములు,శ్రీవెంకటేశ్వరునికి పంచామృత అభిషేకములు,శ్రీగోదాలక్ష్మి అమ్మవార్లకు అష్టోత్తరశతనామాలతోకుంకుమార్చనలు, తిరుప్పావై పాశురపఠనవ ఘ,ప్రవచనములు, సహస్రహారతులు,మంగళహారతులు,నీరాజన ములు,దైవనామస్మరణ భజనలు,గుడిసేవలుఅత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాల్లో సుదర్శనంప్రసాదాచార్యులు,మోహనకృష్ణమాచార్యులు,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్టూరి వాసుదేవాచార్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన పెంచికల్‌దిన్న విద్యార్థిని సౌమ్య

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 22 (ప్రభాతవార్త)




నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యను అభ్యసిస్తున్న సిరికొండ సౌమ్య స్కూల్‌గేమ్స్ 2023 అండర్-14 విభాగంలో (బాలికల కబడ్డీ) దేవరకొండలో జరిగిన జోనల్ మీట్‌నందు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది.రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన సౌమ్య జనగామ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సిరికొండ సౌమ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు,పిఈటి హుస్సేన్,ఉపాధ్యాయులు రాఘవరెడ్డి,వెంకటేశ్వర్లు,గోపయ్య,యాదయ్య,యాస్మిన్,జయప్రకాష్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్‌కుమార్,గ్రామ పెద్దలు అభినందించారు.

# దత్తాత్రేయ దేవాలయంలో శతాబ్ది ఉత్సవాలు

## ఈనెల 24నుండి ఘనంగా ప్రారంభం

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ దేవాలయంలో ఈనెల 24నుండి ఘనంగా శ్రీ దత్తాత్రేయ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించటానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు అభిషేక సమన్వయ కర్త మహావాది వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన దత్తాత్రేయ దేవాలయంతో పాట మహాగణపతి దేవాలయంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని మహాగణపతి దేవాలయంలో అన్యోన్య బ్రాహ్మణ సహాయంతోగణపతి శీర్ష సహస్రాభిషేకం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ గణపతి ఆశీస్సులు పొందాలని కోరారు. ప్రథమ పూజ్యుడైన గణపతికి విశేష అభిషేకాలు చేయటంతో సమస్త మానవాళికి ఆయురారోగ్యాలు సమకూరుతాయని ఆయన అన్నారు. లోక కళ్యాణం కోసం



చేపట్టే ఈ కార్యక్రమంలో భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గణపతి దేవాలయంలో అభిషేకం అనంతరం దత్తా త్రేయ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మం త్రపురి గణేశాస్తకం అవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు.

# యేసు క్రీస్తు అడుగు జాడల్లో అందరు నడుచుకోవాలి

మంథని - ప్రభాతవార్త



యేసుక్రీస్తు అడుగు జాడల్లో అందరు నడుచుకోవాలని ఆయన చూపిన మార్గం ఎంతో పవిత్రమైనదని మంథని ఎఐపిపి కొండ శంకర్ అన్నారు. గురువారం రాత్రి మంథని పట్టణంలోని అండేడ్కర్ చౌరస్తాలో ప్రభుత్వ పరంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా క్రిస్ మస్ వేడుకలు నిర్వహించటం ఎంతో సంతోషకరమని ఆయన అన్నారు. యేసు క్రీస్తు చూపించిన మార్గంలో అందరు నడుచుకోవాలని యేసు బోధనలు ప్రతి ఒక్కరు అలకించాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పరంగా అందించన కానుకలను క్రైస్తవులకు అందించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమ సురేష్‌రెడ్డి, రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క, డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, పోతారం సర్పంచ్ జాగరి స్వప్న సదానందంతో పాటు ఎలిషా చర్చికి సంబందించిన ఫాస్టర్లు, డిప్యూటీ తాహసిల్దార్ గిరి, ఆర్ఐ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం

## సమావేశంలో జడ్పిటిసి వర్సెస్ ఎంపిటిసి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పడగల మానస అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన జడ్పిటిసి పూర్మాని మంజుల తీవ్ర ఘాటు వ్యాఖ్యలు చేశారు. మండల సర్పంచ్‌లకు రావాల్సిన బిల్లుల విషయమై సర్వసభ్య సమావేశంలో చర్చ జరుగగా, జడ్పిటిసి మంజుల కలుగజేసుకొని మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కెటిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్లలో ప్రజా సమస్యలు, సర్పంచ్‌ల సమస్యలపై ఏనాడు మాట్లాడటానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్ సమయం కేటాయించలేదని జడ్పిటిసి అన్నారు. మాజీ మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంజులపై ఎంపిటిసి కోడి అంతయ్య ఘాటుగా స్పందించారు. మీరు ఎన్ని పార్టీలు మారిన పార్టీకి ఏమి నష్టం లేదని అన్నారు. రెండు సార్లు జడ్పిటిసిగా కెటిఆర్ అవకాశం కల్పించారని, ఆ విషయాన్ని మర్చిపోవద్దని జడ్పిటిసికి సూచించారు. పార్టీ మారి కెటిఆర్‌పై అబాండాలు వేయడం సరికాదని ఎంపిటిసి అన్నారు. పార్టీకి రాజీనామా చేసినట్లే జడ్పిటిసి పదవికి రాజీనామా ఎందుకు చేయలేదని సమావేశంలో ప్రశ్నించారు. ప్రజల



సమస్యలు చర్చించుకునే సమావేశంలో వ్యక్తిగత విషయాలు ఎందుకని జడ్పిటిసి ఎంపిటిసికి బదులిచ్చారు. దీంతో సర్వసభ్య సమావేశంలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మాటల యుద్ధం జరుగుతున్న సమయంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు కల్పించుకొని ఇరువురు ప్రజాప్రతినిధులను శాంతింపజేసి సమావేశాన్ని కొనసాగించారు. సర్వసభ్య సమావేశంలో రాజకీయ పార్టీలకు, వ్యక్తిగత వ్యాఖ్యలకు తావివ్వకుండా ప్రజా సమస్యలపై సమావేశం కొనసాగించాలని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పేర్కొన్నారు.

# చర్చి ఫాదర్ కుటుంబాన్ని పరామర్శించి మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ చర్చి ఫాదర్ దానియల్ ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య పరామర్శించారు. చర్చి ఫాదర్ కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని వారికి అంతయ్య భరోసా కల్పించారు.

# జెఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జూకంటి వెంకటేశ్వర్ రావు జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో జెఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జూకంటి వెంకటేశ్వర్ రావు జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు గ్రామంలో మెడిసిటీ ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ విజయ రామ్ రెడ్డి హాజరై ట్రస్ట్ సభ్యులతో కలిసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ముందుగా జెఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జూకంటి వెంకటేశ్వర్ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జ్యోతి ప్రజల్వన చేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వైద్యులు స్థానికులకు పలు రకాల వైద్య సేవలను అందించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యులకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూకంటి వెంకటేశ్వర్ రావు ట్రస్ట్ ద్వారా చేసిన అనేక సేవలను వివరించారు. వెంకటేశ్వర్ రావు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి గత కొన్ని సంవత్సరాలుగా మండలంతోపాటు పరిసర ప్రాంత ప్రజలకు అనేక సేవలందించిన గొప్ప వ్యక్తని కొనియాడారు. ముఖ్యంగా ట్రస్ట్ ప్రారంభం అప్పటి నుంచి ఇప్పటి వరకు గ్రామంలోని వృద్ధులకు ఫించన్లు అందజేయడంతోపాటు నిరుపేద యువతులకు వివాహానికి అండగా నిలిచారని అన్నారు. ఇలా అనేక సేవ కార్యక్రమాలు చేపట్టి మండలంతోపాటు జిల్లా వ్యాప్తంగా ప్రతి గుండెల్లో నిలిచిపోయిన



మహానుభావుడు వెంకటేశ్వర్ రావు అని, ఆయన మన మధ్య లేకపోవడం మనందరి దురదృష్టమని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ఈ ట్రస్ట్ సేవలను ముందు ముందు ఇలానే కొనసాగిస్తామిన వారి కుటుంబ సభ్యులు వెల్లడించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నిర్మల శృతి, శ్వేత, శృతీష్ రావు, శ్రావణ్ రావు, ట్రస్ట్ డైరెక్టర్ సుధాకర్ రావు, వెంకటేశ్వర్ రావు, సురేందర్ రావు, గోపాల్ రావు, ఎంపిటిసి లలిత, ఎఎంసి డైరెక్టర్ ప్రమోద్ రావు, అనిల్, కె.దేవేందర్, నారాయణ, సురేష్, బాలచందర్, వకీల్, వైద్య బృందం, గ్రామస్తులున్నారు.

# చందుర్తి మండల కేంద్రంలో అయ్యప్ప మహా పడి పూజ



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయ సమీపంలో శుక్రవారం అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో సామూహిక అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప గురుస్వామి మేఘరాజ్ శర్మ చేతుల మీదుగా ఈ మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, నాయకులు పులి సత్యం, అయ్యప్ప మాలాధారణ స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్వామి వారి ఆశీస్సులు పొందారు. అయ్యప్ప స్వామి శరణు ఘోషతో ఆ ప్రాంగణమంతా మార్మోగిపోయింది. అనంతరం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# రాజన్న ఆలయంలో ఘనంగా ప్రారంభమైన గీతాజయంతి ఉత్సవాలు

వేములవాడ, ప్రభాతవార్త.



దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం వైభవంగా గీతా జయంతి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఉత్సవాల సందర్భంగా ఉదయం శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. గీతా హోమం, గీతా ప్రవచనాలు స్వామివారి అనుబంధాలయాలలో అర్చనలు చేశారు. గణపతి స్వామివారికి మహాభిషేకం, శ్రీ రాజరాజేశ్వర స్వామివార్లకు చతుషష్టి పూజ నిర్వహించారు. గీతా జయంతి ఉత్సవాలు ఆలయంలో మూడు రోజుల పాటు జరుగుతాయి.

# కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌ఛార్జిని కలిసిన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మాణిక్రవ్ ఠాక్రేను సిరిసిల్ల నియోజక వర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చుక్క రాజశేఖర్ ముదిరాజ్ శుక్రవారంమర్యాదపూర్వకంగా కలిశారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆర్ఎంపి,పిఎంపి నాయకులు మన్సూర్ అలీ

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 22 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఆర్ఎంపి,పిఎంపి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్సూర్ అలీ శుక్రవారం హైద్రాబాద్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నివాసంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆయనతోపాటు హుజూర్‌నగర్ ప్రైవేట్ ఎలక్రిట్రకల్స్ యూనియన్ అధ్యక్షుడు ములకలపల్లి నర్సింహారావు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.అంతకుముందు సూర్యాపేట జిల్లా రూరల్ మెడికల్‌ప్రాక్టీషనర్ సంఘఆధ్వర్యంలో పలువురు ఆసంఘ నాయకులు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి మాట్లాడుతూ కోదాడలో తన గెలుపుకోసం హుజూర్‌నగర్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన ఆర్ఎంపి,పిఎంపి సంఘంఆమె అభినందించి స్వీట్లు తినిపించారు.ఆర్ఎంపి,పిఎంపిల సమస్యలు పరిష్కరించి,వారికి ప్రభుత్వపరంగా శిక్షణ అందించేందుకు కృషి చేయాలని వారు కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రభుత్వపరంగా సహాయసహకారాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ఎంపి,పిఎంపిల సంఘం గౌరవ అధ్యక్షులు ఎస్‌కె .బాబు ,నేరేడుచర్ల,మఠంపల్లి,చింతలపాలెం,హుజూర్‌నగర్ మండలాల అధ్యక్షులు ఉపేంద్ర,ప్రసాద్,షేక్ శంషుద్దీన్,సిహెచ్.వెంకటేశ్వర్లు,నాయకులు రాంబాబు,సన్నిధి వెంకటేశ్వర్లు,బాసా రామారావు,శివ ఆదినారాయణ,పూల రాజు,కొండా శ్రీను ,బ్రహ్మం,శ్రీనివాస్,ప్రకాశ్ తదితర గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని ఎండిఆర్ హైస్కూల్,శ్రీచైతన్య టెక్నోస్కూల్,గ్రీన్ ఉడ్ పాఠశాలల్లో గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి ఆయా పాఠశాలల చైర్మన్లు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ రామానుజన్ స్ఫూర్తిగా విద్యార్థులు చదువులో రాణించాలన్నారు.విద్యార్థులు తయారు చేసిన పలు రకాల ప్రాజెక్టులతో గణితం యొక్కప్రాధాన్యత,నేటి సమాజంలో గణితం యొక్క అవసరాన్ని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎండిఆర్ స్కూల్ చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి,ప్రిన్సిపాల్ నలబోలు వెంకటరెడ్డి,గ్రీన్‌ఉడ్ పాఠశాల చైర్మన్ తుమ్మ లూర్థుమర్రెడ్డి,తుమ్మ సరిత,ప్రిన్సిపాల్ రాజారెడ్డి,కరస్పాండెంట్ కృష్ణారావు,శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట రమణారావు,శ్రీనివాసరెడ్డి,ఉమమహేశ్వరి,నాగకన్య,వెంకటేశ్వర్లు,నర్సిరెడ్డి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా స్పందన కరువైన విద్యుత్‌శాఖ గ్రీవెన్స్‌డే

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణ,మండల పరిధిలో విద్యుత్‌శాఖ ఆద్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో విద్యుత్ వినియోగదారుల నుండి 27 ఫిర్యాదులు అందినట్లు ఏడిఈ సక్రునాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల నుండి తమకు వచ్చిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.విద్యుత్ వినియోగదారులకు గ్రీవెన్స్‌డే గురించి సరైన సమాచారం లేక చాలామంది ఈసేవలను వినియోగించుకోలేక పోయారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.కరెంటు బిల్లులు వసూలు చేయడానికి ప్రతి వీధిలో మైక్‌ల ద్వారా ప్రచారం చేసి బిల్లులు వసూలు చేసే విద్యుత్ సిబ్బంది గ్రీవెన్స్‌డే సందర్భంగా ఎటువంటి ప్రచారం చేయకుండా తూ.తూ.. మంత్రంగా గ్రీవెన్స్‌డేను నిర్వహించడంపట్ల పలువురు విద్యుత్ వినియోగదారులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.గ్రీవెన్స్‌డే కార్యక్రమంలో ఏఈ బి.వి.రాంప్రసాద్,ఎస్ ఏఈ పరుశురాములు,జెఏవో జిఎస్‌వి.కుటుంబ రావు,సిబ్బంది,వినియోగదారులు పాల్గొన్నారు.



# నియంతృత్వ మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

### -సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బోల్లు యాదగిరి

మోత్కూర్ ప్రభాతవార్త:

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంటు నుండి విపక్షాల ఎంపీలను అప్రజాస్వామ్యంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ, కేంద్ర కమిటీ పిలుపుమేరకు సీపీఎం పార్టీ, మోత్కూర్ మండల కమిటీ, టౌన్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేసి, నిరసన తెల్పడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో భద్రత వైఫల్యం చెందిన ప్రభుత్వాన్ని నిలదీసిన, ప్రజా ప్రతినిధులను అప్రజాస్వామ్యంగా సభ నుండి సస్పెండ్ చేయడం దారుణమని అన్నారు.



ప్రజల ఆస్తులను బడా పెట్టుబడి దారులకు కట్టపెడుతూ, ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ, ప్రజలను ఇబ్బందులకు గురిచేసి, నియంతృత్వ విధానాలను అవలంభిస్తున్న మోడీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ప్రజా స్వామ్యయుతంగా ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులైన విపక్ష సభ్యులు లేకుండా, నియంతాల, చట్ట సభలలో చట్టాలు చేయడం ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, మెతుకు అంజయ్య, పిట్టల చంద్రయ్య, కందుకూరు నర్సింహ, కొంపల్లి గంగయ్య, గుండు లక్ష్మి, రేసు యాది రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

## గ్రీన్‌ఉడ్ పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 22 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని గ్రీన్ ఉడ్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు విద్యార్థులు,ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా క్రీస్తు జననం విశేషాలను విద్యార్థులు నాటకరూపంలో ప్రదర్శించారు.పలువురు విద్యార్థులు క్రిస్మస్ పండుగ వేషధారణలైన క్రిస్మస్ తాత,మేరీ మాత,ఏసుక్రీస్తుఇతర వేషధారణలతో మెప్పించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులందరికీ పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో గ్రీన్‌ఉడ్ పాఠశాల చైర్మన్ తుమ్మ లూర్థుమర్రెడ్డి,కరస్పాండెంట్ కృష్ణారావు,ప్రిన్సిపాల్ రాజారెడ్డి,డైరెక్టర్ తుమ్మ సరిత,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన పిఏసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్,స్థానిక మున్సిపాలీటి 27వ వార్డు కౌన్సిలర్ యరగాని గురవయ్యగౌడ్,నాయకులు యరగాని సత్యనారాయణగౌడ్‌లు శుక్రవారం హైద్రాబాద్‌లో ఇరిగేషన్,నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాతో వారిని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యతకల్పిస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

## అభయాంజనేయ స్వామి గుడిలో ముస్లింల మహా అన్నదానం

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్‌లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి గుడిలో శుక్రవారం ముస్లింలు మహమ్మద్ అలీ, జానీలు అయ్యప్ప స్వాములకకు అన్నదాన కార్యక్రమం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించచారు. మతసామరస్యానికి ప్రతీకగా ప్రతి సంవత్సరం వీళ్లు అయ్యప్పలకు అన్నదానం చేస్తున్నారు.

# ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా ఇంచార్జ్ డీఈవో

**మోత్కూర్ ప్రభాతవార్త:**

శుక్రవారం ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రశాంత్ రెడ్డి మోత్కూర్ మండల వనరుల కేంద్రం(ఎంఆర్సీ), సీడబ్ల్యూఎస్ఎన్ భవిత కేంద్రం, స్థానిక ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులకు పాఠశాలలో అమలు జరుగుచున్న ఎఫ్ఎల్ఎన్(తొలిమెట్టు) వివరాలను తెలుసుకొని విద్యార్థుల వర్క్ బుక్స్, టీచర్ డైరీ పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడి, ప్రశ్నలడిగి వారి విషయపరిజ్ఞానాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. మధ్యాహ్న భోజన వివరాలు ప్రధానోపాధ్యాయులు ఆర్.రవీందర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సూచనలిస్తూ, పాఠశాల పట్ల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తపరిచారు. ఐఈఆర్సీ భవిత కేంద్రంలో విద్యార్థులతో సంభాషించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.రవీందర్



రెడ్డి, ఉపాధ్యాయులు అరుణాదేవి, లలిత, జ్యోతి, లక్ష్మి, ఎంఆర్సీ స్టాఫ్ ఉమారాణి, మోహనాచారి, ఎల్‌డీఏ, ఐఈఆర్‌పీలు షాజహాన్, షబానాలు, మెసెంజర్ యాదగిరిలు పాల్గొన్నారు.

## బేగంపేట సిపిఐ కార్యదర్శిగా హరినాథ్ ఎన్నిక

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం బేగంపేట గ్రామం బేగంపేట సిపిఐ పార్టీ గ్రామ శాఖ సమావేశం శుక్రవారం జరిగింది. సిపిఐ పార్టీ ఆఫీసులో జెల్ల వెంకటయ్య అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం, ఏఐటీసీ మండల కార్యదర్శి మూలపోచయులు పాల్గొని ప్రసంగించారు. బేగంపేట సిపిఐ గ్రామ శాఖను నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మూల హరినాథ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా గుర్రం రాములు, జెల్ల వెంకటయ్య, సలహాదారులుగా ఒగ్గు కనకయ్య, సహాయ కార్యదర్శిగా దేవి సత్తయ్య, కార్యవర్గ నర్సింగ్ లింగం, బాహుపేట వెంకటయ్య, దేవి రామచంద్రలని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖగా ఎన్నికైన మూల హరినాథ్ మాట్లాడుతూ.. ఈనెల 26వ తేదీ పార్టీ పుట్టిన




98 సంవత్సరాలు పార్టీ పుట్టినరోజును జయప్రదం చేయాలని గ్రామ శాఖ సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత శ్వాస దినోత్సవ వేడుకలు

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మొదటగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన భారతీయ గణిత శాస్త్రవేత్త దివంగత శ్రీనివాస రామానుజన్ అయ్యంగారి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి సభాధ్యక్షత వహించి మాట్లాడుతూ.. నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యల సాధనకు గణిత శాస్త్రం సులువైన పరిష్కార మార్గాలు చూపిస్తుందని, కావున విద్యార్థులు అందరూ తప్పనిసరిగా చతుర్విధ ప్రక్రియలు నేర్చుకోవడం ద్వారా గణితంలో పట్టు సాధించవచ్చు అని పేర్కొన్నారు. అదేవిధంగా గణిత సమస్యలు సాధించినట్లయితే మిగతా విషయాలలో మంచి పట్టును సాధించిన వారు అవుతారని, లెక్కలు అతి సులువుగా నేర్చుకునే మార్గాలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని, వాటిని పునికిపుచ్చుకొని అందరు విద్యార్థులు గణితంలో పట్టు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి విద్యార్థులకు వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందివ్వడం జరిగింది. విద్యార్థులకు గణిత ముగ్గుల పోటీ, క్విజ్



కార్యక్రమం, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గణిత శాస్త్ర ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు. అదేవిధంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ఉత్తమ ప్రతిబ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గవ్వల రాములు, చిందం మహేష్, దుడుక జానయ్య, బాశెట్టి విష్ణు, జక్కుల ప్రభాకర్, పత్తిపాక శ్రీనివాస్, యారాల నిరంజని, కరుణ కుమారి, బామండ్లపల్లి నరేందర్, కందాడ రోహిణి, రాజకుమార్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన రాంపురం మోడల్‌స్కూల్ విద్యార్థులు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



ఎంపికైనా విద్యార్థులు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ఈనెల 21నుండి 23 వరకు నిర్మల్ ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించబడుతున్న 67వ తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ స్టాప్‌బాల్ పోటీలకు తుర్కపల్లి మండలం రాంపూర్ మోడల్ స్కూల్ నుండి విద్యార్థులు ఒగ్గు శివ, అఖిల్, భాష, అఖిల్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మధు ప్రకాష్, స్కూల్ గేమ్స్ సెక్రటరీ సాలిన్‌బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిడి, పి రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కుల్లో శుక్రవారం శ్రీనివాస రామాంజనేయ జన్మదినం సందర్భంగా పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆయన అందించిన సేవలను వివరించారు. గణితంలో విద్యార్థులకు ఆయన అందించిన సేవలను వివరించారు. గణితంలో విద్యార్థులు నేర్చుకోవలసిన ముఖ్య విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సందిల రాజు గౌడ్, ఉపాధ్యాయులకు కిరణ్ కుమార్, బాలకృష్ణ, సంతోషి, రాధా, రాజేశ్వరి, శైలజ, లావణ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# యాద్రాద్రి భువనగిరి వార్త

## విపక్షాల ఎంపీలను సస్పెండ్ చేయడం పట్ల సీపీయం నిరసన

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్ నుండి విపక్షాల ఎంపీలను ఆ ప్రజాస్వామ్యంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ, కేంద్ర కమిటీ పిలుపు మేరకు సీపీయం పార్టీ ఆత్మకూరు మండలంలో కప్రాయపల్లి మెయిన్‌రోడ్డు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి వేముల భిక్షం మాట్లాడుతూ .. పార్లమెంట్‌లో భద్రత వైఫల్యం చెందిన ప్రభుత్వాన్ని నిలదీసిన ప్రజాప్రతినిధులను అప్రజాస్వామ్యంగా సభ నుండి సస్పెండ్ చేయడం దారుణమని అన్నారు. ప్రజల ఆస్తులను బడా పెట్టుబడి దారులకు కట్టపెడుతూ, ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ, ప్రజలను ఇబ్బందులకు గురిచేసి నియంతృత్వ విధానాలను అవలంభిస్తున్న మోడీ ప్రభుత్వానికి, ప్రజలు తగిన బుద్ది చెప్తారని, ప్రజాస్వామ్య యుతంగా ప్రజలతో ఎన్నుకోబడిన, ప్రజాప్రతినిధులైన విపక్ష సభ్యులు లేకుండా నియంతలా చట్టసభలలో చట్టాలు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీయం మండల కమిటీ సభ్యులు మల్లెల శ్రీశైలం, పొన్నగాని భిక్షపతి, పంజాల అండాలు, పద్మచంద్రారెడ్డి, బుర్ర అనిల్, నవీన్, యాదయ్య, ఏపూరి, బుగ్రాములు, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగుల మండల అధ్యక్షులుగా ఇప్పల రమేష్ నియామకం

**రాజాపేట ప్రభాతవార్త:**



తెలంగాణ దివ్యాంగుల హక్కుల సాధన సమితి యాదాద్రి జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరి పట్టణంలో దివ్యాంగుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ కిరణ్ హాజరయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ దివ్యాంగుల హక్కుల సాధన సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బండ జహంగీర్‌ని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మీసాల సుధాకర్, జిల్లా మహిళ అధ్యక్షురాలిగా మీసాల శోభని, రాజాపేట మండల అధ్యక్షులుగా ఇప్పల రమేశ్, బొమ్మలరామరం అధ్యక్షులుగా తుమ్మల రవిని నూతన మండల అధ్యక్షులను శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మెరుగు శివ తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ ఆశ్రమ పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం



*జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :*

శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గౌతమ ఆశ్రమ పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులు 190 ప్రదర్శనలను ప్రదర్శించారు.అలాగే వివిధ శాస్త్రవేత్తల చిత్రాలను విద్యార్థులు ప్రదర్శనలో ఉంచారు.ఈ సందర్భంగా ఆ ఆ పాఠశాల కరస్పాండెంట్ కంది అన్నపూర్ణ కైలాసం కేక్‌కట్ చేసి ఆ తదుపరి శ్రీ రామానుజన్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు.విద్యార్థుల ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకొన్నాయి.

# పట్టణ చివరి ప్రాంత వార్డులను అభివృద్ధి చేయాలి

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

పట్టణంలోని చివరి వార్డుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో ఇంచార్జ్ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జగిత్యాల మున్సిపల్ సాధారణ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే రెండవసారి గెలిచి మున్సిపల్ కార్యాలయానికి మొదటగా వచ్చిన ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ కౌన్సిలర్లు,అధికారులు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.అనంతరం మున్సిపల్ కార్యాలయం వెలుపల ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంలో జగిత్యాల పట్టణ అభివృద్ధి గూర్చి పలు అంశాలపై చర్చ చేయడం జరిగింది.కొన్ని తీర్మానాలు ఆమోదం పొందడం జరిగింది.పట్టణంలో పారిశుద్ధ్యం,తడి పొడి చెత్త విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.కరోనా మళ్లీ విజృంభిస్తున్న నేపథ్యంలో పారిశుద్ధ్యంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలని అన్నారు.

## ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు



*కోరుట్ల, ప్రభాతవార్త*

పట్టణంలోని లిటిల్ జీనియస్, సాయిజీనియస్, రైజింగ్ స్కూల్, స్థానిక శ్రీచైనత్య జూనియర్ కళాశాలలో నేషనల్ మ్యాథమెటిక్స్‌డే ను ఘనంగా నిర్వహించారు. ముందుగా రామానుజన్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వనల చేసి, పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రామానుజన్ గణజత శాస్త్ర అభివృద్ధికి చేసిన కృషిని, ఆయన సాధించిన విజయాలు విద్యార్థులకు వివరించామన్నారు. విద్యార్థులు కష్టం అనుకునే గణితాన్ని సులభంగా ఎలా నేర్చుకోవాలో, గణిత శాస్త్రంపై ఎలా అవగాహన పెంచుకోవాలో విద్యార్థులకు సూచించామన్నారు. గణితం పట్ల అవగాహనతో కూడిన వివిధ రకాల వర్క్‌షాప్‌ను నిర్వహించి, నిత్య జీవితంలో మనకు తెలియకుండానే గణితం ఉపయోగిస్తామని, గణితం అంటే ఆందోళన చెందవద్దన్నారు.అనంతరం పలు పాఠశాలల్లో గణిత శాస్త్ర నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాల్లో పలు పాఠశాలల నిర్వాహకులు రమేష్ చౌకి, ట్రైనర్ కంటాల నవీన్, బండి మహదేవ్, రాధాకృష్ణ, వినోద, రాజు, తేజ, నరేష్, సంతోష్, శిరిన్, సమైక్యత, సొహెల్, కుడేల రాజేంద్రప్రసాద్, లిఖిత, కవిత, సౌమ్య, వినీల, శ్రీచైతన్య కరస్పాండెంట్ నలువాల శేఖర్‌రెడ్డి, ముసిపట్ల రాజేందర్, ప్రిన్సిపాల్ కొప్పుల శ్వేత తదితరులు పాల్గొన్నారు.

రాయికల్‌లో...

రాయికల్ : పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయలు బాలె శేఖర్, బాలె జయశ్రీశేఖర్, నిఖిల్‌కుమార్,

## శ్రీఅయ్యప్ప జాతర మహోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని శ్రీజ్ఞాన సరస్వతీ, శనేశ్వర, అయ్యప్పస్వామి ఆలయ ఆవరణలో ఈ నెల 27న జరిగే అయ్యప్పస్వామి జాతర ఆహ్వాన కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ మాట్లాడుతూ కోరుట్లలోని శ్రీఅయ్యప్ప స్వామి జాతర మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఈ జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్‌హక్ కమిటీ సభ్యులు, ఆలయ నిర్వాహణ కమిటీ, శాశ్వత సభ్యులు పాల్గొన్నారు.

## క్లీన్ టాయిలెట్ క్యాంపియన్

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



స్వచ్ఛ భారత్‌లో భాగంగా డిసెంబర్ 5 నుండి 25వరకు క్లీన్ టాయిలెట్ క్యాంపియన్ నిర్వహించారు. పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలకి చెందిన విద్యార్థులు తమ వంతు బాధ్యతగా పరిసర ప్రాంతంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్‌కి వెళ్లి కేర్ టేకర్ శాలువతో సన్మానించారు. బహిరంగ మలమూత్ర విసర్జన నిషేదించాలని, పబ్లిక్ టాయిలెట్ ఉపయోగించాలని వారు వాగ్దానాలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, సీఓ శివకుమార్, హేమంత్, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి రైతు మృతి

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి మ్యాక శ్రీనివాస్(40) అనే రైతు తనకున్న వ్యవసాయ భూమితో పాటు మరింత భూమి కౌలుకు తీసుకుని చేస్తుండగా రెండు సంవత్సరాల నుండి దిగుబడి రాక తెచ్చిన అప్పులు అధికం కావడంతో పాటు తన ఇద్దరు ఆడపిల్లల చదువుల కోసం చేసిన అప్పులు అధికం కావడంతో తీర్చేమార్గం లేక జీవితం పై విరక్తి చెంది గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మయత్నానికి పాల్పడగా గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతునికి భార్య శ్రీలత, ఇద్దరు ఆడపిల్లలు కలరు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆసిఫ్ తెలిపారు.

## మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి (కాక) చిత్రపటానికి పూలమాల

*ఎండపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపెల్లి గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం రోజున ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కాంగ్రెస్‌పార్టీ వెల్గటూర్,ఎండపల్లి మండలం రాజారాంపెల్లి కాంగ్రెస్‌పార్టీ ఆఫీస్ ఆవరణలో రాజకీయ భీష్ముడు మాజీకేంద్ర మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాక) తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేంధర్‌రెడ్డి,సర్పంచ్ మురళి,రమేష్,సందీప్‌రెడ్డి,శ్రీకాంత్‌రావు,సోమిశెట్టి రమేష్,గెల్లు శ్రీనివాస్,మల్లేశం,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణ గోవింద్‌పల్లిలో నవదుర్గాసేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ కొలగాని ప్రేవ ంలతస పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో మంర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కువార్.మాజీ పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో విశేష కృషి చేశారని,వ్యక్తిగతంగా రాజకీయంగా మా కుటుబంతో చాలా సన్నిహిత అనుబవం ఉండడం వలన వారిని మంత్రి అయిన సందర్భంగా కలిసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధిలో వారి సహకారం ఉండాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ తెలిపారు.

# గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

కొండమల్లేపల్లి 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గొప్ప గణిత మేధావి అని కొనియాడారు. విద్యార్థులందరు రామానుజన్ స్ఫూర్తితో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు శ్రీపతిరావు, ఎబినైజర్ లక్ష్మయ్య, నాగేంద్రమ్మ, లోక్యా నాయక్, సీనయ్య, జగదీష్, దేవకుమార్, అశోక్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, చంద్రయ్య, నరసింహ, అశోక్‌కుమార్, నరసింహచారి, సరస్వతి, మంజుల, సైదా నాయక్, సంపత్‌కుమార్, దయాకర్, సీతారాం, శ్రీనయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక: జిల్లా కార్యదర్శి ఇందిరారెడ్డి

మిర్యాలగూడ, డిసెంబర్ 22 ప్రభాతవార్త



నల్లగొండ మేకల అభినవ్ అవుట్‌డోర్ స్టేడియంలో ఉమ్మడి జిల్లాస్థాయి ఎస్జిఎఫ్ ఆటల పోటీలు నిర్వహించారు. పోటీల్లో భాగంగా శుక్రవారం 19 ఏళ్ల లోపు బాలబాలికలకు హాకీ, టెన్నికాయిట్, టగ్‌ఆఫ్ వార్ పోటీలు నిర్వహించి క్రీడాకారులను ఎంపిక చేసినట్లు కార్యదర్శి కె.ఇందిరారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులు 2024 జనవరి మొదటివారంలో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ పోటీలకు 150మంది క్రీడాకారులు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్జిఎఫ్ జిల్లా కార్యదర్శి వాసుదేవ్‌రావు, మాజీ కార్యదర్శి కె.నర్సిరెడ్డి, పిఇటిలు నాగరాజు, గఫ్బార్, పృధ్విరాజ్, ప్రేమ్‌చంద్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బిఎల్ఆర్‌ను కలిసి టిజేఎస్ నాయకులు

మిర్యాలగూడ, డిసెంబర్ 22 ప్రభాతవార్త



మిర్యాలగూడ ఎమ్మెల్యేగా భారీ విజయం సాధించిన బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)ను తెలంగాణ జన సమితిపార్టీ (టిజెఎస్) నియోజకవర్గ ఇంచార్జి లావూరి క్రాంతికుమార్ అధ్వర్యంలో శుక్రవారం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రాంతికుమార్ మాట్లాడుతూ బిఎల్ఆర్ పదవి, బాధ్యతకు గౌరవం కలిగించేలా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్‌రెడ్డి, వీరునాయక్, జానయ్య, రాంబాబునాయక్‌లున్నారు.

## తేజ పాఠశాలలో శ్రీనివాసరామానుజన్ జయంతి వేడుకలు

కోదాడ రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త



స్థానిక తేజ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ 136వ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు శుక్రవారం గణితంపై క్విజ్, పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తితో గణిత ప్రాజెక్టులు చేసి వారి ప్రతిభను చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జానకిరామయ్య, పాఠశాల సెక్రటరీ సంతోష్ కుమార్, ప్రిన్సిపాల్ అప్పారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానుకల పంపిణీ

మిర్యాలగూడ, డిసెంబర్ 22 ప్రభాతవార్త



క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం పేద క్రిస్టియన్లకు అందించిన కానుకలను శుక్రవారం మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ధనిక తేడా లేకుండా తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, తహశీల్దార్ హరిబాబు, ఎంపిపిలు నందిని, సునీతకృపయ్య, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, అర్ఐలు శ్యామ్‌సుందర్, సత్యనారాయణ, రామకృష్ణ, కౌన్సిలర్లు జానీపాషా, రామకృష్ణ, మాజీ జడ్‌పిటిసి దోసపాటి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, ఫాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలి

మిర్యాలగూడ, డిసెంబర్ 22 ప్రభాతవార్త



సేవాలాల్ జయంతి రోజైనా ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్, కౌన్సిలర్ లావూరి రవినాయక్, బంజారా సంఘం జిల్లా నాయకులు మాన్యానాయక్, సేవాలాల్‌సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు ధీరావత్ మోహన్‌నాయక్‌లు కోరారు. శుక్రవారం స్థానికంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బంజారాలు పవిత్రంగా జరుపుకునే సేవాలాల్ పండుగ ఉత్సవంలో భారీ ఎత్తున పాల్గొనేందుకు సెలవుదినంగా ప్రకటించాలని, ఈ మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)ను కలిసి కోరినట్లు తెలిపారు. వారం వెంట అజ్మీరా రాంబాబు, లావూరి శ్రీనులున్నారు

## కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల పేదలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం కల్పించి, అర్హులందరికి వాటిని అందజేయాలని గిరిజన, దళితమోర్చాల నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శి రాజశేఖర్‌నాయక్, దళితమోర్చ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పరంగి శ్యామ్, విజయ్, రమేష్, బిజెపి మండల ప్రధానకార్యదర్శి జంగిలి రవికుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కరోనా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తిరుమలగిరి 22 ప్రభాతవార్త

కరోనా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మల్లెల వందన అన్నారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు కరోనా జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు గర్భం సమయంలో మానసిక సమస్యల గురించి అవగాహన, చిన్న పిల్లల్లో న్యూమోనియా, నీళ్ల విరేచనాల బారిన పడకుండా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రజలు కరోనా బారిన పడకుండా ఉండాలంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, పల్లె దవాఖానా డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 24న మండల పరిషత్ సమావేశం

త్రిపురారం,22డిసెంబర్,ప్రభాతవార్త:

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 24న ఉదయం 11గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి అనుముల పాండమ్మ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపిడివో ఆర్. అలివేలు మంగమ్మ తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ ఈ సమావేశానికి గౌరవ సభ్యులు,అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా అధికారులు గైర్హాజరు కావద్దన్నారు. ఆమె వెంట ఎంపిఓ ధూపాటి భిక్షంరాజు , తదితరులు ఉన్నారు.

## ప్రధాన మంత్రి విశ్వకర్మయోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలగిరి సాగర్, డిసెంబరు 22, ప్రభాతవార్త:

చేతివృత్తిదారుల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ విశ్వకర్మ యోజన పథకం కింద మొదటి దశలో 13 వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశ పెట్టి చేతి వృత్తు దారులకు అండగా నిలుస్తున్నారని, ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన ఈ పథకం కింద కేవలం 5 శాతం వడ్డీకే రూ. 3 లక్షల వరకు లోన్ అందిస్తారని, దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని కళాకారులు, చేతి వృత్తుల వారికి ఈ స్కీమ్ ప్రయోజనాలు అందనున్నాయన్నారు. అవి వడ్రంగి (సుతార్), స్వర్ణకారులు, కుమ్మరి, కమ్మరి, శిల్పులు, రాతి పని చేసే వారు, చెప్పులు తయారు చేసేవారు, మేసన్, తాపీ పని, బుట్టలు, చాపలు, చీపుర్లు, తాళ్లు అల్లేవారు సంప్రదాయకంగా బొమ్మలు తయారు చేసేవారు, క్షురకులు, పూలదండలు చేసేవారు, లాండ్రి, టైలర్, చేపల వలలు తయారు చేసేవారు, సుత్తిపని ముట్లు తయారు చేసేవారు, తాళాలు తయారు చేసేవారు దరఖాస్తు చేసుకోవాలని మెండె అనిల్‌కుమార్ పేర్కొన్నారు. కావాల్సిన వారు ఆదార్ కార్డు లింక్, మొబైల్ నెంబర్, బ్యాంకు అకౌంట్, రేషన్ కార్డు తదితర కావాల్సి ఉంటుందన్నారు.

## క్రిస్మస్ గిఫ్ట్ ప్యాక్‌ల పంపిణి

త్రిపురారం,22డిసెంబర్,ప్రభాతవార్త:

క్రైస్తవుల పవిత్ర పండుగ క్రిస్మస్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ సోదరులకందించే క్రిస్మస్ గిఫ్ట్ ప్యాక్‌లను శుక్రవారం క్రైస్తవ సోదరులకు అందించినట్లు తహసీల్దార్ గాజుల ప్రమీల తెలిపారు.సెమీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా హాలియాలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని 157 మందికి పాస్టర్ల ద్వారా ఈ గిఫ్ట్ ప్యాక్‌లను అందించినట్లు తెలిపారు. క్రైస్తవ సోదర,సోదరీమణులు సంప్రదాయబద్ధంగా భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా వేడుకలను జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్, పాస్టర్లు శంకర్ నాయక్, రూపస్, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలి

**-ప్రపంచం గర్వించదగ్గ గణిత మేధావి రామానుజన్**
**-కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**
**-ఆదర్శలో ఆకట్టుకున్న మ్యాథ్స్ ఫేయిర్**

*కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించి దేశం గర్వించదగ్గ మేధావులుగా ఎదగాలని కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మ్యాథ్స్ ఫేయిర్‌లో డీఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు రూపొం దించి ప్రదర్శించిన పలు గణితశాస్త్ర



ప్రాజెక్టులు, వివిధ నమూనాలను ఎస్సై అభినవ్‌తో కలిసి ఆసక్తిగా తిలకించారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ..ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు గణితంలో రాణిస్తూ అన్ని అంశాలపై పట్టు సాధించాలన్నారు. ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు వినియోగపడేలా నూతన ఆవిష్కరణలు సిద్ధం చేయాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతం నుంచి నిరంతర కృషితో ప్రపంచం గర్వించే శాస్త్రవేత్తగా ఎదిగిన రామానుజన్, అబ్దుల్ కలాం వంటి మహనీ యులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు వెళ్లాలన్నారు. ఈసందర్భంగా పాఠశాలలో నిర్వహించిన మ్యాథ్స్ ఫేయిర్ ఆకట్టు కుంది. విద్యార్థులు రూపొందించిన గణితశాస్త్ర నమూ నాలను గ్రామస్థులు, విద్యార్థుల తల్లి దండ్రులు ఆసక్తిగా తిలకించారు. అనంతరం మ్యాథ్స్ ఫేయిర్‌లో విజేతలుగా నిలిచిన వారికి ఎంపిపి పంతకాని సమ్మయ్య బహుమతులను అందజేశారు. ఎస్సై అభినవ్, పాఠశాల ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు బీప రావు, వెంకట్రాజం, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కదారి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి

**-జిల్లా కలెక్టర్ శశాంక**

*మహబూబాబాద్,డిసెంబర్22,ప్రభాతవార్త*



పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ 16వ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికలకు కావాల్సిన ఏర్పాట్లను కలెక్టర్ శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సంద ర్శించి పరిశీ లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్ట్రాంగ్‌రూంను, కౌంటింగ్ కేంద్రాలకొరకు నియోజకవర్గం వారిగా కావాల్సిన గదులు, వసతులను అధికారులతో కలసి పరిశీలించారు. పార్లమెంట్ నియోజకవర్గంలో 101-డోర్నకల్, 102-మహబూబాబాద్, 103-నర్సంపేట, 109-ములుగు, 110-పినపాక, 111-ఇల్లందు, 119-భద్రాచలం కలిపి మొత్తంగా 7అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయన్నారు. ఒక్కొక్క నియోక వర్గానికి సంబంధించి కౌంటింగ్ కొరకు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో అలివేలు, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, టిఎస్ఈడబ్ల్యూ ఐడిసి ఇంజనీర్ అరుణ్ కుమార్, ఆర్.ఐ కృష్ణప్రసాద్, ఎలక్షన్ విభాగం సిబ్బంది ఉన్నారు.

# భద్రకాళి బండ్ ప్రాంతాన్ని రెసిడెన్సియల్ జోన్‌గా ప్రకటించాలి

**మంత్రికి వినతి పత్రం అందజేసిన అభివృద్ధి కమిటీ**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

తెలంగాణ పర్యావరణ అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను భద్రకాళి ట్యాంక్ బండ్ ఏరియా అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మర్రి రవీందర్ జుబ్లీ హిల్స్ నివాసంలో శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ మహానగరంలోని 28వ డివిజన్‌లో ఉన్న బొందివాగు నాలా సమస్యపై వివరించారు. వరదలు వచ్చినపుడు బొందివాగు నాలా పొంగి 28వ డివిజన్‌లోని అనేక కాలనీలు మునిగి ప్రజలు నిరాశ్రయులు కావడమే కాక నిత్యావసర



వస్తువులు, ఆస్తులు కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమస్యలపై వాగు కరకట్ట నిర్మాణం కోసం ప్రభుత్వం రూపాయలు 158 కోట్లు మంజూరీ చేసిందన్నారు. ఆ పనులు ప్రారంభం కాకుండానే నిధులు తిరిగి ప్రభుత్వానికి వెళాయని, మళ్లీ నిధులను వెంటనే మంజూరీ చేసి సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం బొందివాగు కరకట్ట పనులు చేపట్టాలని మంత్రికి వివరించారు. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం వంద ఫీట్ల వరకు కరకట్ట నిర్మించి మిగిలిన ప్రాంతాన్ని రెసిడెన్సియల్ జోన్‌గా ప్రకటించాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి సురేఖ తమ ప్రభుత్వం నాలా పనులు త్వరంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నగర పాలక సంస్థ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా సైతం ఈ సమస్యపై సమీక్ష చేసి బొందివాగు నాలా పనులు ప్రారంభిస్తామని తెలిపినా గాని ఇంతవరకు పనులు ప్రారంభించకపోవడం గమనార్హం. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి రియాజ్, కన్నోజు జలంధర్, వలబోజు శ్రీనాథ్ తదితరులు ఉన్నారు.

# ప్రజా అవసరాలకు తగినట్లుగా మొక్కలు పెంచాలి

*మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్22,ప్రభాతవార్త*




ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మొక్కల పెంపకాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని కంబాలపల్లి నర్సరీని పరిశీలించారు. పక్కనే ఉన్న పార్కు నిర్వహణ తీరును పరిశీలించారు. పార్కు ఆకర్షణీయంగా ఉండేవిధంగా నిర్వహణ తీరును పెంచాలన్నారు. ప్రజలు అధికసంఖ్యలో సందర్శించేలా అందంగా తీర్చిదిద్దాలన్నారు. సందర్శకులు కూర్చునేవిధంగా బెంచీలను ఏర్పాటు చేయా లన్నారు. వాకింగ్‌ట్రాక్ వినియోగంలో ఉండాలన్నారు. పార్క్, నర్సరీల పనితీరు మెరుగు పరిచేందుకు అధికారులు నిరంతర క్షేత్ర స్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డిఏ పిడి సన్యాసయ్య, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, ఎంపిడివో వెంకటేశ్వర్లు, ఎంపివో హరిప్రసాద్, పంచాయతీ సెక్రటరీ కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధికి బల్దియాలో నిధుల కొరత

**అవార్డులు పొందిన వరంగల్ కార్పొరేషన్‌లో నిధులు నిల్**
**పూర్తైన అభివృద్ధి పనుల పరిశీలనలో కమిషనర్ బిజీ**
**నెలల తరబడి బిల్లుల కోసం కాంట్రాక్టర్ల పడిగాపులు**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

దేశస్థాయి దాటి ప్రపంచ స్థాయి వరకు ఈ గ్రేటర్ వరంగల్ మహానగరం పేరుగాంచి ఎన్నో అవార్డులు, రివార్డులు పొందింది. అలాంటి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నిధుల కొరతతో మరో రికార్డును సొంతం చేసుకుంది. నగర అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, అండర్ డ్రైనేజీ కాల్వలు, రోడ్లు, డివైడర్లు, జనరల్ అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్లను అందుకున్న కాంట్రాక్టర్లు ఆ అభివృద్ధి పనులను పూర్తి చేసి సంబంధిత అధికారితో బిల్లులు ఆమోదించుకుని



అకౌంట్ సెక్షన్‌లో నిధులు లేక మూలుగుతున్నాయి. కొందరు కాంట్రాక్టర్లు వారికి అప్పగించిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసి సుమారు 7,8 నెలలు కావస్తున్నా బిల్లులు రాక కాంట్రాక్టర్లు తల పట్టుకుంటున్నారు. సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి కావాలనే ఉద్దేశంతో కొందరు కాంట్రాక్టర్లు అరకొర అప్పులు చేసి గంపెడు ఆశతో బిల్లుల కోసం బల్దియా చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా పట్టించుకునే అధికారులే లేరని, ఏమంటే బల్దియాలో నిధులు లేవని వాదనలు వినిపిస్తున్నాయి. సోమవారం బల్దియాలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో కొంతమంది కాంట్రాక్టర్లు పలుమార్లు కమిషనర్‌ను కలిసి మొర పెట్టుకున్నా ఎటువంటి ప్రయోజనం లేదని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మళ్లీ ప్రజావాణి పూర్తయిన అనంతరం కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లింపుల విషయంపై కమిషనర్‌ను కలవగా నిబంధన మేరకు పూర్తయిన అభివృద్ధి పనుల నాణ్యతా ప్రమాణాలు పరిశీలించిన అనంతరం బిల్లులు చెల్లింపులు జరుగుతాయని తెలిపినట్లు సమాచారం. కాగా ఇటీవల కొందరికి మాత్రం నిధుల కొరత ఉన్నా అదేమీ పట్టించుకోకుండా ఉన్నత స్థాయి వారి రికమండేషన్‌తో బిల్లు చెల్లింపు జరిగిందని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. రికార్డులు సాధించిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు నిధుల కొరత ఏర్పడడం శోచనీయమని, ఇప్పటికైనా కమిషనర్ స్పందించి నిబంధనల మేరకు అభివృద్ధి పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# ప్రమాదకరంగా ఉన్న గేట్‌వాల్ హోల్ మూసివేత

**'వార్త' కు స్పందన**

*నడికూడ,ప్రభాతవార్త:*



నడికూడ మండల కేంద్రంలో ప్రమాద కరంగా గేట్‌వాల్ రంధ్రం అనే శీర్షికతో వార్త పత్రికలో గురువారం వార్త ప్రచురితం కాగా శుక్రవారం గేట్‌వాల్ హోల్ మూసివేసి సరి చేసినట్లు కనపడింది. మూల మలుపులో రోడ్డుకు అడ్డుగా గేట్‌వాల్ హోల్ ఉండి ప్రమాదకరంగా ఉండడం అందులో పలు మార్లు వాహనాలు,మూగ జీవాలు పడి ప్రమాదాలు జరిగేవి. గురువారం కూడా ఒకరు ద్విచక్రవాహనంతో అందులో పడి గాయాలు కావడం జరిగింది.వార్త పత్రికలో ఇక్కడి దుస్థితిపై వార్త ప్రచురితం కావడం సంబందిత అధికారులు,పాలకులు స్పందించి గ్రామపంచాయతీ సిబ్బందితో హోల్‌ను సరిచేయడంతో గ్రామ ప్రజలు 'వార్త' ను అభినందించారు.

# కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 8మంది డిబార్

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 22 ప్రభాతవార్త :*

డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షల్లో శుక్రవారం 8మందిని మాల్ ప్రాక్టిస్ కింద బుక్‌చేసినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎం.తిరుమల దేవి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నగరంలోని వాగ్దేవి కళాశాలను సందర్శించి పరీక్షా తీరుతెన్నులను గమనించారు. మాల్ ప్రాక్టీసుకింద బుక్‌చేసిన వారిలో కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి ఒకరు, భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి ఒకరు, నేరేడిగడ్డ సాయి చైతన్య డిగ్రీ కాలేజీ నుంచి ఒకరు, నిర్మల్ వశిష్ఠ డిగ్రీ కాలేజీనుంచి



ఇద్దరు నర్సంపేట బాలాజీ డిగ్రీ కాలేజీ నుంచి ఇద్దరు, వరంగల్ ఏవీవీ డిగ్రీ కాలేజీ నుంచి ఒకరు ఉన్నట్లు, వీరిపై నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని వారు తెలిపారు.

## అధికారులతో మంత్రి సమీక్షా సమావేశాలు

ప్రభాతవార్త, సూర్యాపేట

హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లోని పలు శాఖల అధికారులతో ఈ నెల 23, 24న రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్షా సమావేశాలో నిర్వహించనున్నారు. 23న హుజూర్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నీటి పారుదల, ఆర్‌అండ్‌బి, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. 12 గంటల నుండి 2 గంటల వరకు గృహ నిర్మాణ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించనున్నారు. 24న కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్యశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. 2 గంటల నుండి 4 గంటల వరకు పౌరసరఫరాలు, విద్య, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం జరగనుంది. 4 గంటల నుండి 6 గంటల వరకు వైద్య ఆరోగ్యశాఖ, శాంతి భద్రతలు, పరిశ్రమల శాఖల అధికారులతో, సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు మున్సిపల్, రెవిన్యూ శాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిర్వహించనున్నారు. సమీక్షా సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని మంత్రి కలెక్టర్‌ను ఆదేశించారు.

## పర్యావరణ పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత

- సంవత్సరానికి కోటి రూపాయలతో చెట్ల పెంపకం
- విద్య,వైద్యానికి మొదటి ప్రాధాన్యత
-పరిశ్రమద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా 2500మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు
-కలిదిండి గౌతమ్



**మఠంపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త :** పరిశ్రమ పరిధిలోని గ్రామాలలో పర్యావరణ పరిరక్షణ కోసం మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని,ఏటా కోటి రూపాయలతో చెట్ల పెంపకం చేపడుతున్నామని నాగార్జున సిమెంట్ పరిశ్రమ ఎండి కలిదిండి గౌతమ్ అన్నారు.పరిశ్రమ ప్రారంభించి 40సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పరిశ్రమలో జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని పరిశ్రమ వ్యవస్థాపకులు కలిదిండి రామచందర్‌రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ పరిశ్రమలో రోజుకు 3మిలియన్ టన్నుల సిమెంట్ ఉత్పత్తి చేస్తున్నామని, 60వేల బ్లైసన్ బోర్డ్సు తయారు చేయడం జరుగుతుందని,పరిశ్రమలో 400మంది పర్మినెంట్ ఉద్యోగులు,2వేలమందికిపైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. పరిశ్రమపరిధిలోని గ్రామాలైన గుండ్లపల్లి, రాంచంద్రాపురం,మట్టపల్లి గ్రామాలకు తాగునీరు, చెట్లపెంపకం, శానిటేషన్,విద్య, వైద్యం సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. గుండ్లపల్లిలో 20,మట్టపల్లిలో90 మరుగుదొడ్లు నిర్మించడం జరిగిందన్నారు.విద్య,వైద్యం కోసం ఏటా రూ.2కోట్లు ఖర్చు చేస్తున్నామని,పరిశ్రమ పరిధిలోని పాఠశాలలో 1నుండి 10వ తరగతి చదివి ఉన్నతచదువుల కోసం వెళ్లేవారికి పరిశ్రమ తరపున ఆర్థిక సహాయం అందజేస్తున్నామని, పరిశ్రమ ఆస్పత్రిలో అన్నిరకాల రక్తపరీక్షలు, వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నామని,చుట్టుపక్కల గ్రామాలకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు. రెండేళ్లలోపరిశ్రమ గూడ్స్‌రైలు వచ్చే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.పాఠశాలలో క్రికెట్ కోచింగ్ తీసుకున్న విద్యారి అండర్ 16 అంతర్జాతీయ క్రీడలకు ఎంపిక కావడం సంతోషకరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎస్.చక్రధర్, బోర్డ్సు జిఎంరఘువర్మ, జిఎంసతీష్‌కుమార్ సీనియర్ మేనేజర్ దస్తగిరిరెడ్డి, యూనియన్ నాయకులు శ్రీనివాసాచార్యులు, కేశవరాజు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి ఆలయ ఈవో ఒక్కరే రాజీనామా చేయడం సబబుకాదు

-దేవస్థానానికి సంబంధించిన మొత్తం వివరాలు శ్వేతపత్రం విడుదల చేయాలి
-దేవస్థాన సిబ్బంది తెచ్చుకున్న 888 జీవోను రద్దు చేయాలి
-సీఎం దృష్టి సారించి సమీక్ష నిర్వహించాలి
-పాత్రికేయుల సమావేశంలో సీపీఐ నాయకులు



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదగిరిగుట్టలోని సీపీఐ నాయకులు శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. యాదాద్రి ఆలయ ఈవో ఒక్కరే రాజీనామా చేయడం సబబు కాదని, వైటీడీఏ చైర్మన్, వైస్ చైర్మన్, కమీషనర్ అందరూ కలిసి రాజీనామా చేయాలని, అది కూడా యాదాద్రి ఆలయం అభివృద్ధి పనులకు ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ఎంత, ఖర్చులు ఎంత పూర్తిగా వివరించి నగదు మొత్తం వివరాలు చెప్పి శ్వేతపత్రం విడుదల చేయాలని, ఆ తరువాత రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. యాదాద్రి ఆలయంలో పనిచేస్తున్న సిబ్బంది కోర్టు నుండి తెచ్చుకున్న 888 జీవోను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దేవస్థానం ఉద్యోగులు చాలా మంది హైదరాబాద్‌లో ఉంటూ యాదగిరిగుట్ట దేవాలయానికి బస్సులో వచ్చి విధులు నిర్వహిస్తున్న వారికి ఈ 888 జీవో పనిచేయదని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి యాదగిరిగుట్ట మీద దృష్టి సారించి అభివృద్ధి పనులు మీద సమీక్షించాలని కోరారు. ఆలయ కరెంటు డిపార్టుమెంట్‌పై విచారణ జరిపించాల్సిందిగా కోరారు. యాదాద్రి ఆలయంలో ప్రసాదం క్వాలిటీ, క్వాంటిటీ లేదని ప్రసాదాలు రుచిగా ఉండట్లేదని అన్నారు. యాదాద్రిలో స్వామి వారి దర్శనాల విషయంలో ఆలయ అధికారులు వారికి సంబంధించిన వారిని నేరుగా ఆలయంలోకి తీసుకువెళ్తూ సామాన్య భక్తులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఆలయ ఉద్యోగుల బదిలీ విషయంలో దేవాదాయ శాఖ యాదాద్రి ఆలయంలో ఉద్యోగులు కొన్ని సంవత్సరాలుగా బదిలీలు లేకుండా ఉండడంతో తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇష్టానుసారంగా ప్రవరిస్తున్నారని, వెంటనే బదిలీల విషయంలో దేవాదాయ శాఖ ఆలోచించాలని కోరారు. యాదాద్రి ఆలయ పునఃనిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుండి రూ.1200ల కోట్లను తీసుకువచ్చి అభివృద్ధి విషయంలో అవినీతి జరిగిందని అన్నారు. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచారణ జరపాల్సిందిగా కోరారు. ఆలయ ప్రాంతాల్లో కనీస వసతులు లేవని, మరుగుదొడ్లు నీటి సౌకర్యం, భక్తులు పడుకోవడానికి స్థలాలు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్లెం కృష్ణతో పాటు సీపీఐ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



## వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు ప్రారంభం



**మఠంపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు శుక్రవారం సాయంత్రం శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవాయిద్యము,వేదమంత్రపఠనం, శాస్త్రీయ సంగీత కచేరి, శ్రీలక్ష్మీనరసింహనామసంకీర్తనం తదితర కార్యక్రమాలతో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.సాయంత్రం ఆలయ ప్రాంగణంలో వివిధ భక్తివిభావరి కార్యక్రమాలు ప్రారంభంకానున్నాయి.ఉత్సవాలప్రారంభం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలనుండి శుక్రవారం సాయంత్రానికి భక్తులు పెద్దసంఖ్యలో చేరుకున్నారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆయల పాలకవర్గంవారు కూల్లైన్ ఏర్పాటు ,స్నానఘట్టాలవద్ద గదులఏర్పాటు,చలువపందిళ్లు,మంచినీటిసౌకర్యం తదితర ఏర్పాట్లు చేశారు.ఏటా వైకంఠ ఏకాదశి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు మట్టపల్లికి చేరుకొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారని ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెనూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్‌లు

## డ్రగ్స్‌రహిత తెలంగాణగా మార్చేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి

ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 22 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్‌రహిత రాష్ట్రంగా మార్చేందుకు హుజూర్‌నగర్ నియోజకవర్గ అధికారులు, రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజాసంఘాలు, అభ్యుదయవాదులు సహకరించాలని హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో పోలీస్,ఎక్సైజ్,రెవిన్యూ,మున్సిపల్,ఆరోగ్యశాఖ ఇతర అధికారులతో డ్రగ్స్‌నివారణ విషయమై సమీక్ష సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు, గంజాయి,డ్రగ్స్‌వంటి వాటిని రాష్ట్రంనుంచి,యువత నుంచి దూరం చేసి ఆరోగ్య,చైతన్య రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అందులో భాగంగా పోలీస్,ఎక్సైజ్ అధికారులు తమ బాధ్యతను గుర్తెరిగి కృషి చేయాలన్నారు.ముఖ్యంగా ఇటీవల కాలంలో యువత,విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలుగా మారి ఆ మత్తులో సైకోలా ప్రవర్తిస్తూ నేరాలకు,ఘోరాలకు పాల్పడుతున్నారని,అలాగే వీటివల్ల ఆరోగ్యాలు దెబ్బతిని చిన్న వయసులోనే మృత్యువాత పడుతున్నారన్నారు.డిఎస్పీ ప్రకాశ్‌యాదవ్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలనుంచి గంజాయి,డ్రగ్స్ తెలంగాణ ప్రాంతానికి వస్తున్నట్లు తెలిపారు.ఈ అక్రమ రవాణాను అరికట్టడానికి ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దు ప్రాంతాలైన రామాపురం, మట్టపల్లి, పులిచింతలవద్ద ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటుచేసి ఇటీవల కాలంలో 100కేజీలకుపైగా గంజాయిని పట్టుకొని కేసులు నమోదుచేసినట్లు తెలిపారు. గంజాయి,డ్రగ్స్ నిర్మూలనకోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు



చేస్తున్నామని ఇందుకోసం ఇంజనీరింగ్,ఇతర కళాశాలలు ,పాఠశాలల వద్ద ప్రత్యేక నిఘా సిబ్బందిని నియమిస్తున్నామన్నారు. డ్రగ్స్,గంజాయి సమాచారం తెలిసిన ఎవరైనా తమకు సమాచారం అందిస్తే డ్రగ్స్, గంజాయి అందించే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు నాగార్జునరెడ్డి ,సురేందర్‌రెడ్డి, జ్యోతి, మంగ, కవిత, సైదులు,సిఐలు రామలింగారెడ్డి, రామకృష్ణారెడ్డి, ఎస్ఐలు హరికృష్ణ,వెంకటరెడ్డి, బాలకృష్ణ, పరమేష్,లింగయ్య,మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, డాక్టర్ నక్క రవి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్ లక్ష్మయ్య,భీమార్జునరెడ్డి, అధ్యాపకులు ప్రసాద్, రవీందర్, రమేష్, సత్యనారాయణ, నాగరాజు,ఎంఈవోలు సైదానాయక్, చత్రునాయక్, సోమమ్మ ,ప్రమీల,అఖిల,కళ్యాణి తదితర్లులు పాల్గొన్నారు.